

16

# హ్యాపీ బర్త్ డే తానీష్ పటేల్


ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం । 23 డిసెంబర్ 2025 । ■ 16 పేజీలు




# పంచాయతీల్లో కొలువుదీరారు

- కొలువుదీరిన కొత్తపాలకవర్గాలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం
- భారీ ఏర్పాట్లు చేసిన అధికారులు
- పల్లెల్లో పేరుకుపోయిన సమస్యలు
- పంచాయతీల్లో సమస్యల 'స్వాగతం'
- రెండేళ్ల తర్వాత కొలువుదీరిన సర్పంచ్లు
- నిధుల లేమి, మౌలిక వసతుల
- కొరత మధ్య బాధ్యతల స్వీకరణ
- ప్రత్యేకాధికారుల పాలనకు ఇక తెర..

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలక వర్గాలు సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టాయి. గత రెండేళ్లుగా ప్రత్యేకాధికారుల పాలనలో ఉన్న గ్రామాల్లో ఎట్టకేలకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రతినిధులు కొలువు దీరడంతో సందడి నెలకొన్నది. అయితే బాధ్యతలు చేపట్టిన తొలిరోజే సర్పంచులకు నిధుల కొరత, మౌలిక వసతుల లేమి వంటి సమస్యలు సవాల్‌గా మారాయి. జిల్లాలోని మెజార్టీ గ్రామాల్లో ప్రమాణ స్వీకారాలు సాఫీగా సాగినప్పటికీ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడిలో సర్పంచ్‌తో పాటు ఏడుగురు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారానికి గైర్హాజరయ్యారు. దీంతో ఉపసర్పంచ్‌తోత పాటు ఆరుగురు వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఖానాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పెంబి, కడెం, జన్నారం, ఖానాపూర్, దస్తురాబాద్, ఉట్నూర్ మండలాల్లోని పలు పంచాయతీలో పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.

## సందడే.. సందడి..!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండేళ్ల తర్వాత పంచాయతీల్లో సందడి నెలకొంది.. 2019లో ఎన్నికలు నిర్వహించగా, 2024లో సర్పంచుల పదవీకాలం పూర్తయింది. అనంతరం గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేకాధికారుల పాలన కొనసాగించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించింది. దీంతో ఎన్నికల్లో సర్పంచ్‌లుగా గెలిచిన అభ్యర్థుల ప్రమాణస్వీకారంతో పంచాయతీలు సందడిగా మారియి.





10

# తెల్లారిన కూలీల బతుకులు

- కూలీ కోసం వెళ్తూ.. కానరానిలోకాలకు
- బొలేరో వాహనాన్ని ఢీకొట్టిన లారీ
- ముగ్గురు మృతి.. ■ 16 మందికి గాయాలు
- ఇందారం క్రాస్‌రోడ్డు సమీపంలో రోడ్డు ప్రమాదం
- వరినాట్ల కోసం వలస వస్తుండగా ఘటన

తెల్లవారితే గమ్యం చేరేవారే.. పొట్టకూటి కోసం కట్టుకున్న వారిని.. కన్నవారిని విడిచి రాష్ట్రం దాటొచ్చిన వలస కూలీల బొలేరో వాహనంపైకి బొగ్గులారీ రూపంలో మృత్యువుదారి కాసింది.. ముగ్గురు మహిళా కూలీలను బలితీసుకుంది. మరో 16 మంది గాయపడ్డారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం క్రాస్ రోడ్డుపై సోమవారం లారీ, బొలేరో వాహనాలు ఢీకొని ముగ్గురు మృతి చెందారు.

## మాక్ డ్రిల్ అదుర్స్

- వరదల సమయంలో అప్రమత్తత అవసరం
- ఎస్డీఆర్ఎఫ్, అగ్ని మాపక, శాఖల ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్
- ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకే మాక్‌డ్రిల్
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష

2



## నాగోబా మహాపూజకు శ్రీకారం

- సోమవారం రాత్రి నెలవంక దర్శనంతో మెస్రం వంశీయుల ప్రత్యేక పూజలు..

ఆదివాసీల ఆరాధ్యదైవం నాగోబా జాతర మహా ఘట్టానికి మెస్రం వంశీయులు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్‌లో కొలువైన నాగోబా జాతరకు సంబంధించి సోమవారం నెలవంక దర్శనంతో పూజలకు శ్రీకారం చుట్టారు.



16




బొగ్గు ఉత్పత్తిలో రారాజు సింగరేణి కాలరీస్ నేటితో 136 వసంతాలు పూర్తి చేసుకొని, 137వ వసంతంలోకి అడుగు పెడుతోంది. ఏటేటా తన వినుత్నంగా కార్యకలాపాలను విస్తరిస్తూ ముందుకు సాగుతోంది.

- సింగరేణికి 137 వసంతాలు...
- నూతన ఆవిష్కరణలతో విరాజిల్లుతున్న సంస్థ
- ఏటేటా విస్తరిస్తున్న సంస్థ కార్యకలాపాలు
- ఇతర రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తికి సన్నాహాలు
- నేడు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం


వివరాలు 11 లో

# ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకే మాక్‌డ్రిల్

- వరదలు, విపత్తులు సంభవించిన సమయాల్లో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై మాక్‌డ్రిల్
- విజయవంతంగా విపత్తు నిర్వహణ మాక్‌డ్రిల్
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో విపత్తుల నిర్వహణ మాక్‌డ్రిల్..



**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో సోమవారం, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజా స్టర్ మేనేజ్మెంట్ అథారిటీ- ఎన్ఎండిఏ), రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నేతృత్వంలో విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఈ మాక్ ఎక్సర్సైజ్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో జరిగింది. మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షితంగా కాపాడేందుకు, ప్రజల భాగస్వామ్యం, అధికారుల మధ్య సమన్వయం కొరకు ఈ మార్క్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఇందులో భాగంగా విపత్తు పరిస్థితులు ఏర్పడినట్లు కృత్రిమంగా సృష్టించి, సహాయక కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా వరదలు, నదులు, ముంపు ఇండ్లలో చిక్కుకున్న ప్రజలను రక్షించుట, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రథమ చికిత్స అందించుట, ఆసుపత్రికి తరలించుట, పునరావాసం కల్పించుట, భోజనం, తదితర అంశాలను వాలింటర్ల భాగస్వామ్యంతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం, ప్రజల భాగస్వామ్యం కొరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా భవిష్యత్తులో విపత్కర పరిస్థితిలు ఏర్పడితే వాటిని ఎటువంటి నష్టం కలగకుండా సులభంగా అధిగమించవచ్చునని అన్నారు. భారీ వర్షాలు, వరదలు, విపత్కర పరిస్థితుల్లో అప్రమత్తత, తక్షణ స్పందన, సహాయక చర్యలు, వైద్య సహాయం, పునరావాసం వంటి అంశాల ద్వారా ప్రాణ నష్టం నివారించవచ్చునని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సహకరించిన ప్రజలకు, ఎన్‌సిసి విద్యార్థులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారులు ప్రభాకర్, శివాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు జీవరత్నం, నరసింహా రెడ్డి, రాజేందర్, శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు రాజు, ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.








# గణితం నిత్యజీవన గమనానికి అనునిత్యం అవసరం

**ముథోల్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
మండలంలోని శ్రీ అక్షర, లిటిల్ ఫ్లవర్, రవీంద్ర పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో విద్యార్థిని, విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. గణితం మన నిత్యజీవన గమనానికి అనునిత్యం అవసరమని, గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల మ్యాథ్స్ వర్కింగ్ మోడల్స్, గణిత శాస్త్రం పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముందుగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రదర్శించిన గణిత శాస్త్రం యొక్క మోడల్‌ను పాఠశాలలోని విద్యార్థులు తిలకించారు. శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ విద్యార్థులు గణితం పై ఎక్కువ మక్కువను పెంచుకోవాలని సూచించారు. రామానుజన్ గణితాన్ని సులువుగా చేసే అనేక పద్ధతులు తెలియజేయడం పట్ల గణితాన్ని ఇష్టంగా చేయడంలో విద్యార్థులు ముందుకు వెళ్తున్నారని అన్నారు. మనిషి జీవితంలో ప్రాణ వాయువు అయినటువంటి ఆక్సిజన్ ఎంత ముఖ్యమో అలాగే జీవితంలో గణితం అనేది కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం గణితాన్ని బోధించే పాఠశాలలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలను శాలువతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో గణిత దినోత్సవం సందర్భంగా పాటల పోటీలు, వ్యాసరచన, క్విజ్ కాంపిటీషన్స్‌ను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాయికుమార్, సాయినాథ్, రవీంద్ర కరస్పాండెంట్ రాజేందర్, నది మహమ్మద్ ఉపాధ్యాయులు విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామల దేవి, రాజేశ్వర్లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్లు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి, భూభారతి సహా వివిధ విభాగాలకు చెందిన మొత్తం 68 దరఖాస్తులు అందాయని, వాటిని శాఖల వారీగా త్వరితగతిన పరిశీలించి పురోగతి వివరాలు దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాకాకు ఘన నివాళి

**మంచిర్యాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
కాకా వెంకటస్వామి వర్ధంతి వేడు కలను రామగుండం పోలీసు కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. అదనపు డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాలులు ఆర్పించారు. ఆయన మాట్లాడుతూ సేవా, క్రమ శిక్షణ, నై తికత, వెంకటస్వామి జీవితం నిదర్శనమన్నారు. సు దీర్ఘ కాలం పాటుకేంద్ర మంత్రిగా పార్లమెంటు సభ్యు డిగా ప్రాతినిధ్యం వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ఏసీపీ ప్ర తాప్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్ పాల్గొన్నారు. పట్టణంలో వెంకటస్వామి వర్ధంతి నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.

## పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి

### మంత్రి జూపల్లిని కలిసిన మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జోగు రామన్న కోరారు. ఈ విషయమై సోమవారం సచివాలయంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతిపత్రం అందించారు. జిల్లా వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న చనక-కొరటా ప్రాజెక్టును పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అరవై వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును ప్రారంభించిందని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో మంజూరైన వ్యవసాయ కళాశాలకు పక్క భవనాలను నిర్మించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. పెండింగ్ లో ఉన్న వివిధ పనులను పూర్తి చేస్తే ప్రజలకు ఇక్కట్లు దూరమవుతాయని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జోగురామన్న మంత్రిని కోరారు.



# మ్యాన్ హోల్‌లో పడి గేదె మృతి

**మామడ, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్కల్ గ్రామానికి చెందిన రైతు బిచ్చల చిన్నయ్యకు సంబంధించిన గేదె మహాత్మా గాంధీనగర్ వాటర్ పథకంలో నిర్మించిన మ్యాన్ హోల్‌లో పడి మరణించింది. గత3 రోజుల నుంచి గేదె కనిపించకపోవడంతో చుట్టుపక్కల గాలించారు. గ్రామ సమీపంలో నిరుపయోగంగా ఉన్న మ్యాన్ హోల్‌కు పైకప్పు లేకపోవడంతో అందులో పడి బయటకు రాలేక ఊపిరాడక మూగజీవి మృత్యువాత పడింది. గేదె విలువ సుమారు రూ. 80 వేల వరకు ఉంటుందని రైతు వాపోయాడు.



# రిమ్స్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

### దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్‌తో పాటు ముగ్గురిపై కేసు నమోదు

**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన కాంగ్రెస్ నేత, దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్‌తో పాటు అతని అనుచరులు మహేందర్, మోహన్‌లపై కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామానికి చెందిన బాధితులు మెస్రం రాహుల్ వద్ద నుంచి.. గతేడాది దుర్గం శేఖర్ నిర్వహిస్తున్న దుర్గం ఎస్సీ లేబర్ కాంటాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా నిందితులు రూ.40 వేలు వసూలు చేసి మోసం చేయడంతో కేసు నమోదు చేశామన్నారు. ఈ మేరకు దుర్గం శేఖర్,మోహన్‌లను అరెస్ట్ చేశామని.. మహేందర్ పరారీలో ఉన్నట్లు సీఐ వెల్లడించారు. నిందితులు ఆరుగురిని మోసం చేసినట్లు తేలిందని.. ఇంకా బాధితులు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు.





# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్‌లో భాగమైన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ, ఏఆర్వోలతో ఎస్ఐఆర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోజుకు దాదాపు 10 వేల చొప్పున మ్యాపింగ్ ప్రక్రియను చేయాలన్నారు. వారం రోజుల లోపు మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని ఆదేశించారు. నిర్దిష్ట సమయం లోపు ఈ ప్రక్రియ ముగించాలని పేర్కొన్నారు. మ్యాపింగ్ ప్రక్రియతో పాటు, ఓటరు జాబితాలో సరిగా లేని ఓటర్ల ఫోటోలు గుర్తించి, ఫారం నంబరు 8 ద్వారా అసలైన ఫోటోలతో ఆధునీకరించాలని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగమైన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియకు సరిపడినంత మంది సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు తల్లి లేదు..
# దయ చూపండి సారూ..!

**ఉట్నూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
నా కూతురు గంగశీలకు ప్రసూతి సమయంలో ఇటీవల ఆదిలాబాద్ రిమ్స్‌లో మృతి చెందింది. కూతురు మృతి చెందడంతో ఇద్దరు మనుమరాళ్ళు అనాథలయ్యారని.. పెద్ద సారు ఆ కుటుంబంపై దయ చూపి ఆదుకోవాలని మృతురాలి తల్లి పోశవ్వ ఆవేదన వ్యక్తం చేసింది. సోమవారం మనుమరాళ్ళతో కలిసి ఐటీడీఏ పీఓకు విన్నవించేందుకు ఆమె వచ్చింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పిట్లగూడ చెందిన గంగశీలకు ప్రసూతి కోసం ఆదిలాబాద్‌లోని రిమ్స్ వెళ్ళింది. సాధారణ ప్రసవం చేస్తామని డాక్టర్లు చెప్పారని, సిజెరియన్ చేయాలని వేడుకున్నప్పటికీ డాక్టర్ల నిర్లక్ష్యంతో నా బిడ్డ మృతి చెందిందని ఆరోపిస్తూ ఆమె కన్నీరు పెట్టుకున్నారు. నా బిడ్డ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకొని, మనుమరాళ్ళ చదువులకు భరోసానిస్తూ, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని ఆమె వేడుకుంది. గత సోమవారం కూడా ఐటీడీఏకు వచ్చి విన్నవించేందుకు వస్తే పెద్ద సార్లు లేరని, ఈరోజు కూడా పెద్ద సార్ లేరని ఇక్కడి సార్లు తెలిపారని ఆమె పేర్కొంది.

# 'మీ డబ్బు - మీ హక్కు' ద్వారా క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందండి

**మంచిర్యాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
బ్యాంకులు, బీమా సంస్థలు, పోస్టాఫీసులలో క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందేందుకు ప్రభుత్వం 'మీ డబ్బు - మీ హక్కు' ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ ఖాతాలలో ఉన్న డిపాజిట్లు, భీమా సంస్థలలో మిగిలిపోయిన డబ్బులను సంబంధీకులు పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని, ఇందులో భాగంగా ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ సేవను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ నుండి డిసెంబర్ 31వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 1 లక్షా 38 వేల ఖాతాలలో 32.7 కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయని తెలిపారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలనే ఉద్దేశ్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐ.ఆర్.డి.ఎ.ఐ., పి.ఎఫ్.ఆర్.డి.ఎ. వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా సంస్థలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయని, ప్రత్యేక శిబిరంలో ఆస్తుల క్లయిమ్ విధానంపై మార్గ నిర్దేశం ఇవ్వడం జరుగుతుందని, బ్యాంకులలో క్లయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న వారు ఉద్గం వెబ్సైట్ ద్వారా వివరాలు పొందవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి లోక్ సభ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి లతో కలిసి గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహనీయులు ఆచరించిన మార్గాన్ని అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ
# పనులను పూర్తి చేయాలి


## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువలో వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్య పెంపొందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూత అందించి మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళా భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు

## లోకేశ్వరంలో గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు బీమా సౌకర్యం కల్పించిన సర్పంచ్



**లోకేశ్వరం, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
లోకేశ్వరం మండలంలో సోమవారం కొత్త పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరాయి. ఆయా పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల నుండి గెలుపొందిన సర్పంచులు పదవి బాధ్యతలు స్వీకరించారు. మండలంలో 25 గ్రామపంచాయతీలు ఉండగా,నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు.

**నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన పలువురు కొత్త సర్పంచులు...**

పాలనలో ప్రత్యేకతను చాటేందుకు ఇరువురు సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసిన రోజే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. లోకేశ్వరం సర్పంచ్ ధార్వాడి కపిల్ గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు రూ.15 లక్షల ప్రమాద బీమా కల్పించేందుకు సొంత డబ్బులను వెచ్చించారు. అలాగే మండలంలోని ధర్మోరా గ్రామ సర్పంచ్ మామిడి సంజీవరెడ్డి నెలకు కేవలం ఒక రూపాయి మాత్రమే గౌరవ వేతనం తీసుకొని మిగతా మొత్తాన్ని గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేస్తానని ప్రమాణ స్వీకారం అనంతరం హామీ ఇచ్చారు. అలాగే ప్రజలకు తాను నాయకునిగా కాకుండా సేవకునిగా పనిచేస్తానని అన్నారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజా సంక్షేమం కోసం నిర్ణయం తీసుకున్న సర్పంచ్‌ను ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించారు. అబ్దుల్లాపూర్ సర్పంచ్ గడిగే జయలలిత - భోజన్న మాట్లాడుతూ ఈ ఆదర్శ గ్రామం ఇప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతోందని, అన్ని వర్గాల ప్రజలు,గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.



## ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని

# పకడ్బందీగా అమలు చేయాలి

- ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ అమలు తీరుపై సమీక్ష
- మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై ఆరా
- పెంబి మండల ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలి
- నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రత్యేక అధికారి శిల్పా రావు



**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
పెంబి మండలంలో నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రత్యేక అధికారి శిల్పా రావు అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ అమలు తీరుపై ఆమె జిల్లా కలెక్టర్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, బ్యాంకింగ్, పోస్టల్ సేవలు, పోషకాహారం, తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు పెంబి మండలంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పెంబి మండల ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆమె సూచించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పెంబి బ్లాక్‌లో అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత కృషి చేసి అన్ని రంగాల్లో పెంబి బ్లాక్‌ను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పెంబి బ్లాక్‌లో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించడం గర్వకారణమన్నారు. ప్రజల భాగస్వామ్యం, అధికారుల అంకితభావంతో ఈ కార్యక్రమం పెంబిలో విజయవంతంగా కొనసాగుతోందని చెప్పారు. అన్ని విభాగాల్లో పెంబి బ్లాక్‌ను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. సమీక్షా సమావేశానికి ముందు కలెక్టరేట్‌కు వచ్చిన ప్రత్యేక అధికారికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌లు కలెక్టర్ ఛాంబర్‌లో పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, డీఈవో భోజన్న, ఎస్టీ సంక్షేమ శాఖఅధికారి అంబాజీ, డీఆర్డీవో విజయలక్ష్మి, జెడ్పీ సీఈవో శంకర్, పశువైద్య శాఖ అధికారి బాలిక్ అహ్మద్, ఎల్డీఎం రామ్ గోపాల్ పాల్గొన్నారు.



# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి



- రోజుకు 10 వేల చొప్పున నిర్దిష్ట గడువులోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి
- వచ్చే వారంలోగా ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**మంచిర్యాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి 13, 2026లోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, బి.ఎల్.ఓ.ల వారీగా సమీక్ష నిర్వహించి పురోగతి లేని బి.ఎల్.ఓ.లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కుభీర్ మండలంలో కొలువుదీరిన

# సర్పంచ్ పాలకవర్గలు

**కుభీర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
మండలంలోని 42గ్రామ పంచాయతీ పరిధి లో సోమవారం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ సభ్యుల పాలకవర్గలు ఏర్పాటుయ్యాయి. మండల కేంద్రమైన కుభీర్ సర్పంచ్ కందురు సాయినాథ్ తో పాటు ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులను ఎంపీడీఓ సాగర్ రెడ్డి అధ్యక్షతన ప్రమాణ స్వీకారం జరిగింది. నూతనంగా ఏర్పడిన ప్రమాణ స్వీకారం చేపట్టిన సర్పంచు అధికారికంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు స్వీకారం చుట్టారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్లు మాట్లాడుతూ.. తమపై నమ్మకం తో ఓటు వేసిన ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి సేవాలాందిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చూచా తప్పకుండ నెరవేరుస్తన్నారు. కులమాత బేదాలకు అతీతంగా గ్రామ అభివృద్దె లక్షంగా పని చేస్తామని పేర్కొన్నారు. మండలంలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గ్రామస్తులు భారీగా వచ్చి పాలకవర్గాన్ని ఘనంగా సన్మాంచారు.

### ఫార్డి (బి) ప్రమాణస్వీకారోత్సవానికి పోటెత్తిన గ్రామస్తులు...

మండలంలోని ఫార్డి (బి) గ్రామ పంచాయతి ఎన్నికలు హోరహెూరిగా జరిగిన విషయం తెలిసిందే చివరి వరకు ఉత్కంఠ సాగిన ఎన్నికల్లో 32 ఏండ్ల యువకుడ మడి ప్రవీణ్ భారీ మెజార్టీతో గెలుపొందారు. కాగా సోమవారం నూతన పాలకవర్గ ప్రమాణ స్వకారోత్సవం వైభవంగా నిర్వహించారు. అధికారులు భారీ ఏర్పాటు చేశారు. గ్రామంలోని సుమారు 1000 మంది ప్రజలు ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేశారు. మండలంలోని ఫార్డి (బి) గ్రామపంచాయతీ నిలుపుతానని సర్పంచ్ మడి ప్రవీణ్ అన్నారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు కార్యదర్శిలు పాల్గొన్నారు.

## శీనివాస రామానుజన్

# జయంతి వేడుకలు

**లక్ష్మణచందా, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కనకాపూర్ అక్షర హైస్కూల్‌లో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ నరేష్ రెడ్డి పాల్గొన్నారు. పాఠశాలలో గణిత మేళా నిర్వహించి విద్యార్థులతో గణిత పరికరాల ఆకారాలను గణిత శాస్త్రంపై క్విజ్ పోటీలను నిర్వహించి, బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ నరేష్ రెడ్డి మాట్లాడుతూ రామనుజన్ గణిత శాస్త్రంలో కొత్త ఆవిష్కరణలు కనుగొన్న మహనీయులు అని, ప్రతి ఒక్క విద్యార్థి గణిత శాస్త్రంలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాజారెడ్డి, కరస్పాండెంట్ రాము, ప్రిన్సిపాల్ సునంద, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే
- జిల్లా నలుమూలల 32 ఫిర్యాదుదారులు
- ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి, పరిష్కారానికి హామీ..
- ఎలాంటి సమాచారమైన 8712659973 నెంబర్‌కు వాట్సప్ ద్వారా అందించవచ్చు.
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి వారి ఫిర్యాదుల ను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం విశ్వాసం పెంపొందించబడతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల రోజు సందర్భంగా ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.జిల్లా నలుమూలల నుండి 32 ఫిర్యాదు దారులు తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీకి తెలియజేశారు. ప్రజా ఫిర్యాదులను ఓపిగ్గా విని వారి సమస్యల పట్ల సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి పరిష్కరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన సమస్యల పైన గంజాయి, మట్కా, గుడుంబా మాదకద్రవ్యాల లాంటి ఎలాంటి సమాచారమైన 8712659973 నెంబర్‌కు వాట్సప్ ద్వారా మెసేజ్ రూపంలో అందజేయాలని ఈ వాట్సాప్ నేరుగా జిల్లా ఎస్పీకి నిర్వహించబడుతుంది సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.




## గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ

# తాండూరులో సీపీఎం ధర్నా

### ఉపాధిహామీ పేరు మార్చడం సరికాదు

**తాండూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** ఉపాధిహామీ పథకం రద్దుచేసి గాంధీ పేరు తొలగించడం దుర్మార్గపు చర్య అని సీపీఎం పార్టీ తాండూర్ మండల కార్యదర్శి దాగం రాజారాం అన్నారు. సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాం మాట్లాడుతూ 1948లో ఆర్ఎస్ఎస్ నేత గాడ్సే పిస్తోల్‌తో గాంధీ ప్రాణం తీయగా నేడు మోదీ ప్రభుత్వం గాంధీ పేరు తొలగించారని ఆరోపించారు. క్రమేణా ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి గ్రామీణ భారతాన్ని ఆకలితో చంపే కుట్ర చేస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ కూలీలకు, అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఆసరాగా ఉపాధి చట్టం నిలిచిందని తెలిపారు. మహాత్మగాంధీ పేరు తొలగించినంత మాత్రాన ప్రజల గుండెల నుంచి తొలగించలేరన్నారు. కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకు 600 రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు, ఉపాధి హామీ కూలీలు వెల్పుల శంకర్, బొల్లం రాజేశం, పెరుగు, ఒంగ్రీ రేవా, దుర్గం లీల, దుర్గం కవిత, కోట కుసుమ, డి.లలిత, కార్మికులు పాల్గొన్నారు.




## వెంకట స్వామి సేవలు మరువలేనివి

### నివాళులు అర్పించిన ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత ప్రదర్శనలు

**దండేపల్లి, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** దండేపల్లి మండలంలోని మామిడిపల్లి దొరగారి పాఠశాలలో సోమవారం విద్యార్థులు గణిత ప్రదర్శన నిర్వహించారు వివిధరకాల గణిత ఐటమ్స్‌లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం మంజుల, ఆదేశ్వరి, లక్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన సర్పంచ్

**కుభీర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** మండలంలోని కుప్టి గ్రామంలో సోమవారం నూతనంగా బాధ్యతలు తీసుకున్న సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామాన్ని అన్ని రంగలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్థానిక సర్పంచ్ పొడుగంటి గంగారం అన్నారు. నూతన బాధ్యతలు తీసుకున్న అనంతరం మొట్టమొదటి సరిగా గ్రామమలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో పాటు ప్రజ ప్రతి నిధులు మధ్యాహ్న భోజన్నన్ని విద్యార్థులతో కలసి అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అందించే ప్రతి ఒక్కటి అందించేలా చూడలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యత తో కూడిన భోజనన్ని అందించాల్ని అన్నారు. దీంతో పాటు గ్రామమలో ఉన్న ప్రజలకు ప్రతి రోజు అందుబాటులో ఉండి గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.



## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం







### కూచాడి శ్రీహరి రావు

**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. సారంగాపూర్, నర్సాపూర్ (జి), దిలవార్ పూర్, దిమ్మదుర్తి, స్వర్ణ గ్రామాల్లో సోమవారం నిర్వహించిన నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా దిమ్మదుర్తి సర్పంచ్ అల్లెపు లక్ష్మణ్, నర్సాపూర్ సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, దిలావర్పూర్ సర్పంచ్ పాల్దె అక్షర అనిల్, లింగాపూర్ సర్పంచ్ రాధా రమణ, స్వర్ణ సర్పంచ్ కె మల్లేష్, సారంగాపూర్ సర్పంచ్ భూమన్న ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. నూతన సర్పంచులు గ్రామాలను మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దాలని అన్నారు. దిమ్మదుర్తి గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను అభినందించడం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో, నిర్మల్ సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి అబ్దుల్ హాది, నాయకులు ఉమామహేశ్వర్, అజీమ్,కోడె రాజేశ్వర్, సప్పల రవి, బుల్లోజి నరసయ్య, రవీందర్ రెడ్డి, వంజర్ శ్రీనివాస్ రెడ్డి, కొట్టే శేఖర్, గాజుల రవికుమార్, తదితరులు ఉన్నారు.



## ఘనంగా గణిత దినోత్సవం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రిన్సిపల్ సుకన్య మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవిత ప్రయాణంలో గణితశాస్త్రం ముడిపడి ఉంటుందన్నారు. గణిత శాస్త్రంలో ఎన్నో సిద్ధాంతాలు, సూత్రాలు కనిపెట్టి ప్రపంచానికి పరిచయం చేసిన మేధావి శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు. మన భారతీయుడు కావడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రాజెక్ట్ ను ఎక్స్పరిమెంట్ చేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం




**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలోని విజయహై స్కూల్‌లో సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు గణిత సూత్రాలను వివరించి పోటీ పరిశ్రమ నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, నాగభూషణ్, మోహన్ రెడ్డి తదితరులుతున్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

**సోన్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** సోన్ మండలంలోని పాకుపట్ల ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు గణిత శాస్త్రంలో సూత్రాలు బొమ్మలపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు తోడిశెట్టి రవికాంత్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## సోనాలలో కొలువుదీరిన పాలకవర్గం

**సోనాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** సోనాల మండల మేజర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి యాళ్ల బిందుజా-సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ తుల శ్రీకాంత్, 10 మంది వార్డు మెంబర్లుచే ప్రమాణ స్వీకారమహోత్సవంలో ఎంపీడీవో మహేందర్ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాల్ల బిందుజ -సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించినందుకు సోనాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సోనాల గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ తులా శ్రీనివాస్ మాట్లాడుతూ సోనాల నూతన కార్యవర్గం ఐక్యమత్యంగా పనిచేయాలన్నారు. సోనాల ప్రజలకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో దశలవారీగా నెరవేరుస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి సర్పంచ్‌గా గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు నాయకులు ఉన్నారు.





## అంబరిపేట్ సర్పంచ్
# ప్రమాణ స్వీకారం

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**కడెం, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

కడెం మండలంలోని అంబరిపేట్ గ్రామ సర్పంచ్ తాళ్ల పల్లి రమేష్ ప్రమాణ స్వీకారానికి నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సర్పంచ్‌తో ప్రమాణం చేయించి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడ పోటీల్లో
# పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ




**బెల్లంపల్లి, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ పాటలను చాటారు. 2025-26 సంవత్సరానికి గాను నిర్మల్ జిల్లాలో ఈనెల 20,21 తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌లో బెల్లంపల్లి పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించారు. క్రీడా పో టీల వివరాలను పీడీ ఇన్‌చార్జ్ ఎం.డి. అజీజ్‌ద్దీన్ ఆయన బృందం ఎం.డి. షోయబ్ పాషా, వి. శ్రీనివాస్, సావిత్రి ఉన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ పాటవాలను చాటినా విద్యార్థులను పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి అభినందించారు.

## బాల్య వివాహాల
# నిర్మూలనకు కృషి చేద్దాం

**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రూరల్ మండలం చించుఘాట్‌లోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'భేటీ బచావో బేటి పడావో' కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల మానసిక, శారీరక సమస్యలు వస్తాయని, వీటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది కోటేశ్వర్, నిఖిల్ రెడ్డి పాల్గొన్నారు.



# వీర్ బాల్ దివస్ ద్వారా యువతలో ధైర్యం



### సమగ్ర మానవత్వం విలువల ప్రోత్సాహం
### జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

వీర్ బాల్ దివస్ ద్వారా యువతలో ధైర్యం, సమగ్ర మానవత్వ విలువలను ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలు తెలిపారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ వరకు వీర్ బాల్ దివస్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 26వ తేదీన జరగనున్న కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల అంశాలపై పోటీలను నిర్వహించడం జరుగుతుంది. అంగన్వాడి పాఠశాలలలో కథలు చెప్పడం, ఆటలు, ప్రాథమిక పాఠశాలలలో బొమ్మలు గీయడం, కథలు చెప్పడం, బాల బాలికల ఉన్నత పాఠశాలలలో వ్యాసరచన పోటీలు, ముగ్గులు, కళాశాలలలో సందేశాత్మక నాటికలు సమగ్ర అంశాలపై చర్చ, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఈ నెల 30వ తేదీన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త శారద, జెండర్ స్పెషలిస్ట్ రాణి, రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, పి టి, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు అండగా బీఆర్ఎస్

**కుభీర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ పార్టీ నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ మండల నాయకుడు రేకుల గంగాచరణ్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలం కుభీర్, నిగ్వా, పార్డి కె, పార్డి (బీ), బెల్గాం, ధార్ కుభీర్, పల్సి, సిరిపెల్లి (హెచ్), సోనారి, మలేగాం, చోండి, జాంగాం, గోడ్సేరా, హంపోలి, గోడపూర్, సాంవ్లీతో పాటు పలు గ్రామాల నూతన సర్పంచులను, ఉపసర్పంచులను ఆయన శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక కావడం అంటే ప్రజల మనసులను దోచుకోవడమేనని అన్నారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పాత్ర కూడా అంతే కీలకమైనదని అన్నారు. నూతనంగా ఎన్నికైన



సర్పంచులు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. సర్పంచులు కందూరి సాయినాథ్, రమేష్, గంగామణి సత్యనారాయణ, సతీష్, నరసింహ, షెల్కి లక్ష్మీ ఆనంద్‌తో పాటు సాంవ్లీ మాజీ సర్పంచ్ శంకర్, మాజీ వైస్ ఎంపీపీ బీ.శంకర్, ఉప సర్పంచులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ రైటర్‌పై కేసు నమోదు

**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో దస్తావేజు లేఖరి(డాక్యుమెంట్ రైటర్)గా పని చేసే సుభాష్‌నగర్‌కు చెందిన వెన్నం నవీన్‌పై సోమవారం రెండు కేసులు నమోదు చేసినట్లు టూటౌన్ ఇన్స్పెక్టర్ కే.నాగరాజు తెలిపారు. పీహెచ్‌సీ కాలనీకి చెందిన విశ్రాంత ఉద్యోగి కొత్తూరి సదానందం 2023లో కొనుగోలు చేసిన ప్లాటుకు సంబంధించిన దస్తావేజుల్లో హద్దులు సరి చేసి ఇవ్వటానికి రూ.ఒక లక్ష తీసుకున్నాడు. అదే విధంగా జ్యోతి ఇజ్రాయిల్ 2009లో కొనుగోలు చేసిన ప్లాటు దస్తావేజుల్లోనూ మార్పులు చేయటానికి రూ.56వేలు తీసుకున్నాడు. అనంతరం దస్తావేజుల్లో మార్పులు చేయించకపోగా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. దీంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు కేసులు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలి


### ఖానాపూర్ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని ఎటువంటి అభివృద్ధి పనులైన తన దృష్టికి తీసుకురావాలని డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఖానాపూర్, పెంబి, కడెం, దస్తురాబాద్ మండలాల్లో సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణస్వీకారాలకి హాజరై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని అందుకు తగ్గట్టుగా గ్రామాలను తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్తశుద్ధితో ఉందన్నారు.

### పొన్కల్ సర్పంచ్ సుష్మ భూమేష్
### విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్..



జన్నారం మండలం పొన్కల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ విజయోత్సవ ర్యాలీలో నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందారని, పొన్కల్ మేజర్ గ్రామ పంచాయతీలో ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా సుష్మ భూమేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ధన్యవాదాలు తెలిపారు. గెలిచిన సర్పంచులు బాధ్యతాయుతంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పట్టుదలతో శ్రమిస్తే
# విజయం సొంతమవుతుంది

### మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఛైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్
### టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**ముథోల్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

బైంసా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(కిసాన్‌గల్లీ) కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆశ్రమ పాఠశాల, మైనారిటీ గురుకులం, మహాత్మా జ్యోతి బాపులే పాఠశాల, మరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ (కిసాన్‌గల్లీ) పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ తరుపున ట్రస్ట్ ఛైర్మెన్ మోహన్ రావ్ పటేల్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావ్ పటేల్ మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థుల చదువుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని జయిస్తూ విజయం సాధించాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చదివేమెళకువలు, అనుసరించల్సిన విధానంపై వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ట్రస్ట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# నేడు లైసెన్స్ మేళా

**మంచిర్యాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

నేడు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మొదటి అంతస్తులో గల ఆహార భద్రతా శాఖ కార్యాలయంలో రాష్ట్ర ఆహార కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వహకుల కొరకు ఎఫ్ఎస్ఎస్ఎఐ నమోదు, లైసెన్స్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఆహార తనిఖీ అధికారి వాసురామ్ తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టం ప్రకారం ప్రతి ఆహార వ్యాపారి లైసెన్స్ / రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని, లేని వారికి చట్ట ప్రకారం 5 లక్షల రూపాయల జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. లైసెన్స్/ రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ కార్డు, పాన్ కార్డు జీఎస్టీ, ట్రేడ్ లైసెన్స్, రెంటల్ అగ్రిమెంట్ తీసుకొని రావాలని తెలిపారు. ఇతర వివరాల కొరకు 6300384625 నెంబర్‌లో సంప్రదించవచ్చని, జిల్లాలోని వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## ఆకట్టుకున్న గణిత ప్రదర్శన

**తానూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
తానూర్ మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో సోమవారం 'గణిత దినోత్సవ' వేడుకలను నిర్వహించారు. గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన 'గణిత మేళా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, సంక్లిష్టమైన గణిత సూత్రాలను సులభంగా అర్థం చేసుకునేలా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ప్రాజెక్టులు సందర్శకులు తిలకించారు. ప్రిన్సిపాల్ ఉషాకిరణ్మయి, డైరెక్టర్లు అరవింద్ రెడ్డి, అవినాష్, జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు గణితంపై మక్కువ పెంచుకోవాలని, నిత్య జీవితంలో గణితం ప్రాధాన్యత ను గుర్తించాలని సూచించారు. కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహిం చవచ్చని వారు పేర్కొన్నారు.

### గ్రామాల్లో కొలువుదీరిన
## పంచాయతీ పాలకవర్గాలు



**తాండూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
తాండూర్ మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో సోమవారం నూతన పాలకవర్గాలు కొలువు తీరాయి. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో గ్రామ పంచాయతీలు సందడిగా మారాయి. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తులు తమపై నమ్మకంతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

### అట్టహాసంగా డెంటల్
## క్లినిక్ క్రికెట్ పోటీలు

**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ డెంటల్ క్లినిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి డెంటల్ క్లినిక్ లీగ్ పోటీలు సోమవారం అట్టహాసంగా ముగిశాయి. ఈ పోటీలకు నిజామాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, మెదక్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి డెంటల్ క్లినిక్ వైద్యులు తరలివచ్చి క్రికెట్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో మంచిర్యాల జుట్టు విజేతగా నిలవగా జట్టు సభ్యులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటరమణ వైద్యులు సురేష్ కుమార్, మమత, సుభాష్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

- రోజుకు 10 వేల చొప్పున నిర్దిష్ట గడువులోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి
- వచ్చే వారంలోగా ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**ఆసిఫాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
ప్రత్యేక సమగ్ర పరిశీలనలో ఓటర్ల జాబితా తప్పులు లేకుండా రూపొందించేలా చర్యలు తీసుకొవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఇతర అదనపు ఎన్నికల అధికారులతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఓటరు జాబితాపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ముందుగా ఓటరు జాబితాలో సవరణపై చేపట్టవలసిన అంశాలను పర్యవేక్షించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెక్స్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణపై ముందస్తు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలను కలిపి 4,64,785 మంది ఓటర్లు ఉన్నారని ఓజరు జాబితాను ఏబీసీడీలుగా విభజించి ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్ రావు, అదికారులు ఉన్నారు.

## సకినాపూర్ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నిఖిత



**తలమడుగు, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
తలమడుగు మండలం సకినాపూర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మెస్రం నిఖిత నగేష్, ఉప సర్పంచ్ ఉప సర్పంచ్‌గా ఆత్రం సంతోష్, 8 మంది వార్డు మెంబర్లు సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారమహోత్సవంలో గ్రామ ప్రత్యేక అధికారి కీర్తి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌గా ఎన్నికైన మెస్రం నిఖిత మాట్లాడుతూ తమపై నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించినందుకు సకినాపూర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సకినాపూర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పంచాయతీ సెక్రటరీ జ్యోతి, గ్రామ పటేల్, మాణిక్ రావు, మెస్రం మాధవ్ రావు, కుమ్రా హనుమండ్లు, మెస్రం శంబు, నైతం అయ్యు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### అట్టహాసంగా నూతన
## పంచాయతీ పాలకవర్గం ప్రమాణం



**నార్నూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి నార్నూర్, గాదిగూడ మండలంలోని 48 గ్రామపంచాయతీలలో పంచాయతీ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా నిర్వహించారు. నార్నూర్ మండలంలో గెలుపొందిన సర్పంచులు పేందోర్ లక్ష్మణ్, మడవి లలిత, రాథోడ్ సురేష్, ఆత్రం సంగీత, జాదవ్ పరమేశ్వర్, కుమ్ర జన్నాబాయి, కుమ్ర ధర్మ, కుమ్ర జ్ఞానేశ్వర్, కనక సత్యనారాయణ, కుమ్ర మహదు, రాథోడ్ దిలీప్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. గాదిగూడ మండలంలో కుమ్ర కమల, పరచకి రేణుక,కోడప కాను, సోయం అనూష బాయి, రాథోడ్ ఇందు బాయి, ఆడ చంద్రకళ, సీడం రాజేశ్వర్, గోడం అమృత్, రాథోడ్ స్వాతి, కోట్నాక్ బారిక్ రావ్, పూసం బాదిరావు సర్పంచులతో పాటు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన సర్పంచులను శాలువా, పూలమాలలతో సన్మానించారు.



### ఘన్‌పూర్‌ను ఉత్తమ గ్రామ
## పంచాయతీగా తీర్చిదిద్దాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఉట్నూర్ మండలంలోని ఘన్‌పూర్‌ను ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఘన్ పూర్ గ్రామ సర్పంచ్ ఆత్రం ఆనంద్ రావు ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొని, ఆయనతో ప్రమాణస్వీకారం చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థికంగా బలంగా లేకున్నా సీఎం రేవంత్ రెడ్డి తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించారని, ఈ గెలుపుతో ఘన్ పూర్ గ్రామం పేరు రాష్ట్రంతో పాటు అమెరికాలో కూడా వినబడుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారులు, గ్రామ పటేల్, దేవారి, మహాజన్, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుప్పు పడుతున్న వాహనాలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
కలపను అక్రమ రవాణా చేస్తూ పదుల సంఖ్యలో వాహనాలు పట్టుబడ్డాయి. జిల్లా అటవీ కార్యాలయంలో ఏళ్ల తరబడిగా ఉన్న ఆ వాహనాలు తు ప్పు పట్టి ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. డీఎఫ్‌వ కార్యాలయం పక్కన ఉన్న మైదానంలో ఇలాంటి వాహనాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. వీటితో పాటు కొన్ని పాతబడిన ప్రభుత్వ వాహనాలను సైతం అక్కడే వదిలేశారు. స్వాధీనం చేసుకున్న పాత వాహనాలకు సంబంధించిన కేసులను పరిష్కరించి వాటిని వేలం వేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# బాల చెలిమి గ్రంథాలయానికి ఇందారం పాఠశాల ఎంపిక



జైపూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)
బాల చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ఇరవై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. మంచిర్యాల జిల్లా నుండి జైపూర్ మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసి పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను అందించారు. హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్‌లో గల ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన గ్రంథాలయ ప్రారంభోత్సవాల కార్యక్రమంలో పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు గోపగాని రవీందర్ పుస్తకాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ తో పాటుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సెక్రటరీ డాక్టర్ రావి శారద, బాల చెలిమి సంపాదకులు డాక్టర్ మణికొండ వేద కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్. రఘు, చిత్రకారులు కూరెళ్ళ శ్రీనివాస్, కన్వీనర్ గారిపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన బిజేపీ నాయకులు

సోన్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజా పాలనను చూసి ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. సోమవారం సోన్ మండలం న్యూ బొప్పారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు సురేష్ ఆధ్వర్యంలో 100 మంది యువకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజా సమస్యలను పరిష్కరించే విధానాన్ని చూసి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

## డిగ్రీ కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు



కాగజ్‌నగర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)
జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని కాగజ్ నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఎస్. శ్రీదేవి మాట్లాడుతూ, రామానుజం అతి పేదరికం నుంచి ప్రపంచ ఖ్యాతి పొందే స్థాయికి ఎదిగిన తీరు ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని, గణితంపై ఆయనకున్న అపార అభిరుచి, లండన్‌లో రాయల్ ఫెలోషిప్ పొందడం గర్వకారణమని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్‌లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ, రామానుజం గణితాన్ని జీవితంగా మలుచుకున్న మహనీయుడని కొనియాడారు. కార్యక్రమాన్ని గణితశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## చెక్ బౌన్స్ కేసులో ఏడాది జైలు

బెల్లంపల్లి, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లిలో చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ. 15 లక్షల జరిమాన విధిస్తూ బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ముఖేష్ తీర్పు ఇచ్చినట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. 2021 సంవత్సరం లో కాల్ టాక్స్ కు చెందిన బంక కుమార్ కు బూడిదగడ్డ బస్తీకి చెందిన దాసరి విజ్ఞాన్ ఇచ్చిన రూ. 12 లక్షల చెక్ బౌన్స్ అయింది. దీంతో బంక కుమార్ బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టులో చెక్ బౌన్స్ కేసు వేశాడు. సోమవారం నేరం రుజువు కావడంతో దాసరి విజ్ఞాన్‌కు మేజిస్ట్రేట్ ముకేశ్ సంవత్సరం జైలు శిక్ష, పది హేను లక్షల జరిమానా విధించారని ఎస్‌హెచ్ఓ శ్రీనివాసరావు వెల్లడించారు.



# కొలువుదీరిన నూతన పాలకవర్గం

### అట్టహాసంగా ప్రమాణస్వీకారోత్సవం



బెల్లంపల్లి, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో నూతనంగా పాలనా పగ్గాలు చేపట్టిన సర్పంచులు, ఉపసర్పంచులు అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో సోమవారం ప్రత్యేక అధికారులు కొత్త సర్పంచులతోటి ప్రమాణ స్వీకారం చేపించారు. బెల్లంపల్లి, నెన్నెల ,కన్నెపల్లి, వేమనపల్లి, తాండూర్, కాసిపేట, భీమిని మండలాల్లో నూతనంగా గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచుల ప్రమాణస్వీకారం చేసి కొలువుదీ రారు. బెల్లంపల్లి మండలంలోని 17 గ్రామపంచాయతీల్లో సర్పంచులు ఉపసర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. కన్నాల గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా నాతరి మల్లమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. స్పెషల్ ఆఫీసర్ రక్షిత, సెక్రటరీ శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేపించారు. నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసి నా నాతరి మల్లమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్, నూతన పాలకవర్గం సహాయ సహకారాలతో గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి నాతర స్వామి, మాజీ జెడ్పిటిసి కారుకూరి రామచందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడికి సన్మానం

మంచిర్యాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)
టీఎన్జీవో కేంద్రం సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ సోమవారం మంచిర్యాలకు రాగా టీఎన్జీవో నాయకులు ఆయనను ఘనంగా శాలువాలతో సన్మానించారు. పుష్ప గుచ్చాలు అందించారు. జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేసే ప్రతి ఉద్యోగికి 17 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వడానికి ఫైనాన్స్ డిపార్టుమెంట్‌తో చర్చించి త్వరగా వ చ్చేలా చూడాలన్నారు. ఇందుకు జగదీశ్వర్ సానుకూలంగా స్పందించినట్లు తె లిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామ్మోహన్, కేంద్ర సంఘం కా ర్యదర్శి మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షుడు రాంకుమార్, తిరుపతి, గోపాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు

బోథ్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)
బోథ్ నియోజకవర్గంలో సోమవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్టమస్ పండగ వేడుకలుని ర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని కేక్ కట్ చేసి నియోజకవర్గ యావత్ క్రైస్తవులుకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ శాంతి సమాధానాలకు ప్రతికగా నిలిచి ప్రపంచానికే ఆదర్శంగా ప్రయులుగా నిలిచినా యేసు క్రీస్తు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్ని కలిగిస్తుందని ప్రపంచం అంత జరుపుకునే ఏకైక పండగ క్రిస్టమస్ పండగ అని అన్నారు బోథ్ నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరిమ నులకు క్రిస్టమస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ జడ్పీటీసీ సంధ్యా రాణి, తాజా మాజీ ఎంపీ తుల శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సర్పంచులు డాక్టర్ స్వామి, సుధీర్ రెడ్డి, రాజేందర్, రవి, సంజయ్,రూ ప్పేంద్, బాబులల్, రాము, రమణ, దేవేందర్ రెడ్డి, అధికారులు క్రైస్తవ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటక అద్భుతాలను పరిచయం చేయండి



### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే పిలుపు
### జనవరి 5వ తేదీలోగా ఎంట్రీలు పంపించాలి
### '100 వీకెండ్ వండర్స్' గోడ ప్రతుల ఆవిష్కరణ

ఆసిఫాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)
జిల్లాలో దాగి ఉన్న పర్యాటక అందాలను ఫొటోలు, వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారీ నగదు బహుమతులు అందించ డం జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పర్యా టక శాఖ అధికారి అష్ఫాక్ అహ్మద్‌తో కలిసి '100 వీకెండ్ వండర్స్' గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు, విద్యార్థులు, కుటుంబాలు వారాంతాలలో వెళ్లేందుకు కొత్త ప్రదేశాలను అన్వేషిస్తుంటారని, ఈ నేపథ్యంలోనే 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో ఒక పోటీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు తెలియని జలపా తాలు, పురాతన దేవాలయాలు, ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించి, వాటి వివరాలతో ఒక కాఫీ టేబుల్ బుక్ రూపొందించడమే ఈ పోటీ లక్ష్యమని తెలిపారు. నేచర్, వైల్డ్ లైఫ్, ఆర్ట్ అండ్ కల్చర్, హెరిటేజ్, వాటర్ బాడీస్, వంటకాలు, ఫామ్ స్టేస్, రిసార్ట్స్, స్పిరిచువల్, అడ్వెంచర్ వంటి 10 విభాగాల్లో ఎంట్రీలు పంపవచ్చని తెలిపారు. ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించి 3 మంచి ఫొటోలు, 60 సెకన్ల నిడివి గల వీడియో, ఆ ప్రదేశానికి రవాణా, బస, బడ్జెట్ వివరాలతో కూడిన 100 పదాల సమాచారాన్ని పోస్టర్ లో పేర్కొన్న గూగుల్ ఫామ్ / సోషల్ మీడియా ఏకౌంట్లకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. ఉత్తమ ఎంట్రీలకు మొదటి బహుమతి గా 50 వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 30 వేల రూపాయలు, తృతీయ బహు మతిగా 20వేల రూపాయలు అందించడం జరుగుతుందని, కన్సోలేషన్ బహుమతులుగా హరిత హోటల్స్ లో ఉచిత బస కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 5వ తేదీ లోగా ఎంట్రీలను పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హ్యాపీ రాజ్.. చేస్తాడు మ్యాజిక్

"మన పెళ్లి గుడిలో జరుగుతుంది.. లేదు స్టార్ హోటల్‌లోనే జరగాలి... నువ్వు మన పెళ్లిలో పట్టు చీర కట్టుకోవాలి.. లేదు లెహంగానే వేసుకుంటా. వివాహ వేడుకలో సాంప్రదాయ వంటకాలతో విందు ఇద్దాం.. లేదు మెక్సికన్ బఫే పెడదాం..." ఇదంతా త్వరలో ఏడడుగుల బంధంలోకి అడుగు పెట్టబోతున్న ఓ జంట మధ్య జరుగుతున్న చర్చ. మరి వీళ్లు పెళ్లి పీటలెక్కారా? లేదా అనేది తెలుసుకోవాలంటే 'హ్యాపీ రాజ్' సినిమా చూడాల్సిందే. సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్, శ్రీగౌరీ ప్రియ జంటగా నటిస్తున్న చిత్రమిది. మరియా రాజా ఎలాంచెజియన్ దర్శకత్వం వహిస్తున్నారు. 'ప్రేమదేశం' ఫేమ్ అబ్బాస్ ఈ చిత్రంతో రీఎంట్రీ ఇవ్వడం విశేషం. తాజాగా ఈ సినిమా నుంచి ఓ ప్రోమోను విడుదల చేసింది చిత్రబృందం. 'హ్యాపీ రాజ్.. మ్యాజిక్ చేస్తాడు' అంటూ ఆసక్తికర సంభాషణలతో ఆద్యంతం నవ్వులు పూయించేలా సాగుతోందీ వీడియో. గీతా కైలాసం, దేవి మహేశ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని జై వర్ధ నిర్మిస్తున్నారు. త్వరలో విడుదల తేదీని వెల్లడించనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.

# 'దృశ్యం 3' డేట్ ఫిక్స్..



దృశ్యం... సస్పెన్స్ థ్రిల్లర్లలో ఓ ట్రెండ్ సెట్ చేసిన మూవీ అనే చెప్పాలి. మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్ లీడ్ రోల్ లో రూపొందిన ఆ సినిమా అప్పట్లో బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. సినీ ప్రియులను తెగ మెప్పించింది. గ్రిప్పింగ్ కంటెంట్ తో అలరించిన ఆ సినిమాకు సీక్వెల్ గా వచ్చిన దృశ్యం 2 కూడా సూపర్ హిట్ గా నిలిచింది.తొలి రెండు భాగాలు భారీ విజయం సాధించడంతో పాటు తెలుగు, తమిళం, హిందీ భాషల్లో రీమేక్ అయి అక్కడ కూడా ఘన విజయాలు అందుకున్నాయి. దీంతో ఇప్పుడు అంతా మూడో భాగం కోసం ఎదురుచూస్తున్నారు. ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. అయితే దృశ్యం-3 అన్ని భాషల్లో ఒకేసారి రిలీజ్ అవుతుందని వార్తలు వచ్చాయి.క్యాస్టింగ్ వేరైనా ఒకేసారి థియేటర్స్ లోకి విడుదల చేస్తారని టాక్ వినిపించింది. హిందీ వెర్షన్ రిలీజ్ డేట్ ముందు ప్రకటించేందుకు.. మాలీవుడ్ వెర్షన్ నిర్మాతలు ఒప్పుకోలేదని ప్రచారం జరిగింది. అయితే ఇప్పటికే మలయాళం వెర్షన్ షూటింగ్ పూర్తి కాగా.. ప్రస్తుతం మేకర్స్ శరవేగంగా సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను జరుపుతున్నారు.త్వరలో విడుదల తేదీ ప్రకటన వస్తుందని తెలుస్తుండగా.. ఇప్పుడు హిందీ వెర్షన్ రిలీజ్ డేట్ ఖరారు అవ్వడం హాట్ టాపిక్ గా మారింది. హిందీలో అజయ్ దేవగన్ హీరోగా యాక్ట్ చేస్తుండగా.. విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ సోమవారం ప్రకటించింది. అక్టోబర్ 2, 2026న విడుదల కానుందని స్పెషల్ టీజర్ తో అనౌన్స్ చేసింది.అభిషేక్ పాఠక్ దర్శకత్వం వహిస్తున్న హిందీ దృశ్యం 3లో టబు, శ్రియా శరణ్, రజత్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇశితా దత్తా, మృణాల్ జాదవ్ కూడా యాక్ట్ చేస్తున్నారు. స్టార్ స్టూడియోస్ సమర్పిస్తుండగా, పనోరమా స్టూడియోస్ బ్యానర్ పై అలోక్, అజిత్, అభిషేక్ పాఠక్, కుమార్ పాఠక్ రూపొందిస్తున్నారు.ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతున్నట్లు వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మాలీవుడ్ వెర్షన్ షూటింగ్ కూడా పూర్తవడంతో.. త్వరలో రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేసేటట్లు ఉన్నారు. అప్పుడు మలయాళం నిర్మాతలు చెప్పినట్లు వచ్చిన వార్తలు ప్రకారం.. మాలీవుడ్ వెర్షన్ కూడా అక్టోబర్ 2నే వస్తుందేమో చూడాలి.

# యంగ్ గెటప్ కోసం బాలయ్య వర్కౌట్ ?



బాలయ్య బాబు – గోపీచంద్ మలినేని కలయికలో సతీష్ కిలారు నిర్మిస్తున్న పీరియాడిక్ సినిమా కోసం బాలయ్య కసరత్తులు మొదలుపెట్టారు. ఈ సినిమాలో ఓ స్పెషల్ ఎపిసోడ్ కోసం బాలయ్య యంగ్ గెటప్ లో కనిపించాల్సి ఉంది. ఆ యంగ్ గెటప్ కోసం ప్రస్తుతం బాలయ్య తన లుక్ పై వర్కౌట్ చేస్తున్నారట. మొత్తానికి ఈ ఎపిసోడ్ లో బాలయ్య యంగ్ గెటప్ చాలా థ్రిల్లింగ్ గా ఉంటుందని తెలుస్తోంది. కాగా ఈ సినిమాలో నయనతార హీరోయిన్ గా నటిస్తోందట.ఇక ఈ సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాలో కొంత హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ వుంటుందని, బాలకృష్ణ మహారాజుగా కనిపిస్తారు. ప్రస్తుతం దర్శకుడు గోపీచంద్ మలినేని ఈ సినిమా పై ఫుల్ ఫోకస్ పెట్టారు. అన్నట్టు ఈ సినిమా గురించి గోపీచంద్ మలినేని ఎక్స్ వేదికగా ఆ మధ్య స్పందిస్తూ.. "గాడ్ ఆఫ్ మాసెస్ ఈజ్ బ్యాక్.. ఈసారి మా గర్జన మరింత గట్టిగా ఉండనుంది. బాలకృష్ణతో కలిసి మరోసారి వర్క్ చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఇది చరిత్రలో నిలిచిపోయే చిత్రం కానుంది" అని తన పోస్ట్ లో పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ నటించనున్న 111 ప్రాజెక్ట్ ఇది

# బుట్ట బొమ్మ.. ఆకట్టుకోమ్మా!



బుట్ట బొమ్మ పూజా హెగ్డే తెలుగులో గ్యాప్ తీసుకున్నా కూడా తమిళ, హిందీ భాషల్లో ఆఫర్లు అందుకుంటుంది. రాధే శ్యాం తర్వాత మహేష్ బాబు గుంటూరు కారం సినిమాకు ముందు సైన్ చేసిన అమ్మడు ఆ తర్వాత ప్రాజెక్ట్ నుంచి బయటకు వెళ్లింది. అప్పటి నుంచి అమ్మడికి తెలుగులో అవకాశాలు లేవు. స్టార్ ఛాన్స్ లే కాదు మీడియం రేంజ్ హీరోలు కూడా పూజాని తీసుకోలేదు. ఐతే ఈ టైంలో పూజా హెగ్డేకి తమిళ పరిశ్రమ అండగా ఉంది. సూర్యతో రెట్రో చేసిన అమ్మడు అది రిజల్ట్ ఎలా ఉన్నా కూడా మరో రెండు ఛాన్స్ లు ఇచ్చింది.పూజా హెగ్డే తమిళ్ లో ప్రస్తుతం లారెన్స్ తో కాంచన 4, దళపతి విజయ్ తో జన నాయగన్ చేస్తుంది. ఈ రెండిటితో పాటు ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తున్న సినిమాలో ఛాన్స్ పట్టేసింది. దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నెలకుడితి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమాలో పూజా బేబ్ హీరోయిన్ గా నటిస్తుంది. ఎస్.ఎల్.వి బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమా నిర్మిస్తున్నారు.ఇదే కాకుండా బాలీవుడ్ లో హై జవాని తో ఇష్క్ హోనా హై సినిమా కూడా చేస్తుంది అమ్మడు. వరుణ్ ధావన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా సెట్స్ మీద ఉంది. బాలీవుడ్ లో స్టార్ రేంజ్ కోసం ట్రై చేసిన పూజా హెగ్డే అక్కడ వరుస సినిమాలు చేస్తున్నా పెద్దగా క్రేజ్ రాలేదు. తెలుగులో స్టార్ స్టేటస్ వచ్చినా సరైన టైం లో మళ్లీ ఇక్కడ అవకాశాలు లేకుండా అయ్యింది. ఐతే ప్రస్తుతం అమ్మడి చేతిలో 4 సినిమాలు లైన్ లో ఉన్నాయి. వీటితో కచ్చితంగా తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది పూజా హెగ్డే.పూజా హెగ్డే సినిమాలో ఉందంటే గ్లామర్ కి ఢోకా లేదన్నట్టే లెక్క. అమ్మడి థై షోకి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. మొన్నటిదాకా సౌత్ లో తనకు ఉన్న పాపులారిటీతో సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో నెట్టుకొచ్చిన పూజా హెగ్డే ఇప్పుడు తన పూర్తి ఫోకస్ సినిమాలే అనేస్తుంది. దుల్కర్ సినిమాతో తెలుగులో సత్తా చాటాలని చూస్తున్న అమ్మడి ప్రయత్నాలు ఎంతవరకు వర్క్ అవుట్ అవుతాయన్నది చూడాలి.పూజా హెగ్డే మాత్రం తనకు అవకాశాలు ఉన్నా లేకపోయినా కాన్ఫిడెన్స్ ని మాత్రం లూజ్ అవ్వట్లేదు. తెలుగులో టైర్ 2 హీరోలతో అయినా నటించేందుకు అమ్మడు రెడీ అనేస్తుంది. దుల్కర్ సినిమా తర్వాత ఒకటి రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది.



# యానిమేషన్ రికార్డుల్ని అయినా కొట్టలేదు!

జేమ్స్ కామెరూన్ `అవతార్` ఫ్రాంచైజీలో మొదటి రెండు భాగాలు కలిపి 5 బిలియన్ల వసూలు చేయడం ఒక సంచలనం. తొలి రెండు చిత్రాలు ఒక్కొక్కటి 2 బిలియన్ల పైగా వసూలు చేసాయి. అయితే అవతార్ 3 విషయంలో అలాంటి మ్యాజిక్ జరగకపోవడం తీవ్రంగా నిరాశపరుస్తోంది. నిజానికి ప్రమోషన్స్ లో అవతార్ 1, అవతార్ 2 రెండిటిని కలిపితే ఎంత భారీ తనం ఉంటుందో అంతకుమించి భారీ విజువలైజేషన్ ప్రజల్ని అబ్బురపరుస్తుందని కామెరూన్ అన్నారు. కానీ `అవతార్ 3` చూశాక క్రిటిక్స్ పెదవి విరిచేసారు. కామెరూన్ చిత్రానికి ఊహించని విధంగా మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి.అవతార్ -ఫైర్ అండ్ యాష్ బాక్సాఫీస్ వద్ద ఆశించినంత దూకుడును కనబరచలేదు. ఈ సినిమా ముందస్తు హైప్ దృష్ట్యా భారీ ఓపెనింగులు సాధిస్తుందని భావించినా కానీ అది సాధ్యపడలేదు. కనీసం యానిమేషన్ సినిమా రికార్డును కూడా ఈ ఏడాది ఈ చిత్రం బ్రేక్ చేయలేకపోయిందని ట్రేడ్ విశ్లేషిస్తోంది. అవతార్: ఫైర్ అండ్ యాష్ మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా 137 మిలియన్ డాలర్లు వసూలు చేసింది. యానిమేషన్ చిత్రం జూటోపియా 2 డే1 అద్భుత వసూళ్లను సాధించగా, అవతార్ ఆ రికార్డును అధిగమించడంలో చతికిలబడింది. ఇటీవల విడుదలైన జూటోపియా 150 మిలియన్ డాలర్ల ఓపెనింగ్‌తో పోలిస్తే అవతార్ 3 ఏకంగా 15 మిలియన్ డాలర్ల వసూళ్లు తక్కువగా సాధించింది. ఇది నిజంగా ఆశ్చర్యకరమైన మలుపు. అవతార్ కి క్రేజ్ తగ్గిందని ఇది నిరూపిస్తోంది.అవతార్3 ప్రీమియర్‌లు కలుపుకుని మొదటి రోజు అమెరికాలో 36 మిలియన్ డాలర్లు మాత్రమే వసూలు చేయడం అతిపెద్ద నిరాశ. ఒక రకంగా విదేశాలలోనే అవతార్- 3 ఉత్తమం అనిపించింది. అమెరికాయేతర దేశాల నుంచి ఇది 100 మిలియన్ డాలర్లు వసూలు చేసింది. అవతార్ ఫ్రాంచైజీలో పార్ట్ 2 ది వే ఆఫ్ వాటర్స్ లో సగం వసూళ్లను కూడా అవతార్ 3 సాధించలేకపోవడం నిరాశపరిచింది. అవతార్ 2 చిత్రం 2022లో విడుదలై 441 మిలియన్ డాలర్ల ఓపెనింగ్ ని సాధించింది. అవతార్ 3 పై కామెరూన్ నమ్మకం నిజం కాలేదని తాజా గణాంకాలు చెబుతున్నాయి. ఈ సినిమాకి అమెరికన్ క్రిటక్స్ తీవ్రమైన నెగెటివిటీని నూరిపోయడం మైనస్ అయింది. భారతదేశంలో క్రిటిక్స్ విమర్శించినా కానీ, అవతార్ కి రెండు రోజుల్లో 45 కోట్లు వసూళ్లు కట్టబెట్టారు. ఇండియాలో 100 కోట్ల క్లబ్ లో అడుగుపెడుతుందని అంచనా వేస్తున్నారు. అయితే అవతార్ 1, అవతార్ 2 చిత్రాలకు ఉన్నంత క్రేజ్ ఇండియాలో కూడా లేదు.

# కూలి కోసం వెళ్తూ.. కానరాని లోకాలకు

- బొలేరో వాహనాన్ని ఢీకొట్టిన లారీ
- ముగ్గురి దుర్మరణం ■ 13 మందికి గాయాలు







**జైపూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

పొట్టకూటి కోసం కూలి పనికి వెళ్తూ కానరానిలోకాలకు వెళ్లారు ముగ్గురు మహిళా కూలీలు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం క్రాస్ రోడ్డుపై సోమవారం లారీ, బొలేరో వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మహిళా కూలీలు దుర్మరణం పాలయ్యారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా చాందినిభూజ్ గ్రామానికి చెందిన 23 మంది కూలీలు ఎంహెచ్34బీజీ4825 అనే బొలేరో వాహనంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పరిసర ప్రాంతాల్లో వరినాట్ల కోసం సోమవారం ఉదయం బయలుదేరారు. తెల్లవారుజామున సుమారు 3.30 గంటల సమయంలో ఇందారం క్రాస్‌రోడ్డు సమీపంలో డ్రైవర్ మూత్ర విసర్జన చేసేందుకు వాహనాన్ని ఎడమ వైపు రోడ్డు దించుతున్న క్రమంలో శ్రీరాంపూర్ వైపు నుంచి వేగంగా వచ్చిన లారీ బొలేరో వాహనాన్ని వెనక వైపు నుంచి ఢీకొట్టింది. దీంతో బొలేరో వాహనం అటవీ ప్రాంతంలోని చెట్టును ఢీకొట్టింది. అందులో ఉన్న మహిళా కూలీ మీనాబాటిల్ వాల్(45) అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ లీలాబాయి(60), ఇమ్లిబాయి (48) మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు.

**సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు...**

ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న జైపూర్ పోలీసులు 108 ద్వారా గాయపడిన వారిని మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటన జరిగిన ప్రదేశంలో రోడ్డు పనులు జరుగుతుండడంతో పాటు రోడ్డు పూర్తి కోసుకుపోయి ఉంది. ప్రమాద స్థలాన్ని డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వర్, జైపూర్ సీఐ నవీన్, ఎస్ఐ శ్రీధర్‌లు పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు.



## కొలువు దీరిన పాలకవర్గాలు

**బోథ్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

నూతనంగా ఏర్పడిన సోనాల మండలంలోని 12 గ్రామ పంచాయతీలలో నూతన పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేశారు. సోనాల మేజర్ గ్రామపంచాయతీలో యాల్ల బిందుజ 17వ సర్పంచిగా రెండవ మహిళా సర్పంచిగా ప్రమాణస్వీకారం చేశారు ఉప సర్పంచిగా తుల శ్రీకాంత్ మరియు కార్యవర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి వెంకట రమణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. గత కొంతకాలంగా గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లుగా గుట్ట పక్క తండా సర్పంచ్ గా బల్వీర్ సింగ్, గుర్రాల తండా సర్పంచ్ కటారి దినేష్, దేవుల నాయక్ తండా బాబు సింగ్, చింతలబోరి శ్రీరామ్ గైక్వాడ్, వజ్జర్ ఆత్రం లక్ష్మణ్, కేశవ్ గూడా కోన సోనాబాయి, పాడి(కే) వినోద్ సింగ్, కోట (కే) పూజా, ఘన్పూర్ రమాదేవి లు ప్రమాణ స్వీకారం చేశారు.

## వేదంలో గణిత దినోత్సవం



**బోథ్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని స్థానిక వేదం పాఠశాలలో జాతీయ దినోత్సవం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా గణిత జాతీయ దినోత్సవము నిర్వహించారు పాఠశాలలో గణిత ప్రాముఖ్యతను, రామానుజన్ కృషిని తెలియజేసేలా విద్యా కార్యక్రమాలు పోటీలు నిర్వహించారు తద్వారా విద్యార్థులలో గణితం పై ఆసక్తిని పెంపొందించడం ప్రధాన లక్ష్యం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోథ్ పట్టణ సిఐ మరియు విశ్రాంత గణిత ఉపాధ్యాయులు సదానందంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్ శాలువాతో సన్మానం చేసి విద్యార్థులకు రామానుజన్ సంఖ్యా సిద్ధాంతంలో చేసిన అద్భుతమైన కృషి ఆయన కనుగొన్న సిద్ధాంతాలను వివరించారు. పాఠశాలల విద్యార్థులతో ప్రదర్శనలు గణిత సంబంధిత ఆటలు, ఉపన్యాసాలు, వంటివి నిర్వహించారు. వీటి ద్వారా గణితం కేవలం ఒక పాఠ్యాంశం కాదని సైన్స్ టెక్నాలజీకి మూల స్తంభమని నొక్కి చెప్పేలా విద్యార్థుల ప్రదర్శనలు అందరిని అలరించాయి ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన, ఏటీఎం మెషిన్, జియో మెట్రీ కల్ పార్క్, మరియు పజిల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోషకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి


**ఉట్నూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దామోదర స్వామి సూచించారు. సోమవారం ఉట్నూరు పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఆదివాసి గిరిజన ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, సిబ్బంది, ఆదివాసులు పాల్గొన్నారు.

## జిరాక్సు సెంటర్లలలో 'స్మార్ట్'గా రేషన్ దందా

**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో జిరాక్సు సెంటర్ల యజమానులు కొత్తరకం దందాకు తెరలేపారు. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల జారీ లేక పోవడంతో మీసేవ కేంద్రాల్లో తమ ఆహారభద్రత కార్డు (ఎఫ్ఎస్సీ) నంబరు చెబితే ఆన్‌లైన్ జిరాక్సు ప్రతి ఇస్తూ రూ.10 తీసుకుంటుండగా.. ఇందుకు భిన్నంగా పట్టణంలోని శాంతినగర్, వినాయక్ చౌక్, మసూద్‌చౌక్, రవీంద్రనగర్ ప్రాంతాల్లోని జిరాక్సు కేంద్రాల్లో స్మార్ట్ కార్డు అంటూ రేషన్‌కార్డు పేరిట ఉత్తుత్తి కార్డులను జారీచేస్తున్నారు. ఇందుకు రూ.100-200 వసూలు చేస్తున్నారు. ఇటీవల చాలా మందికి కొత్త రేషన్‌కార్డుల జాబితాలో చోటుదక్కడంతో వారంతా ఆధార్ కార్డు, ఎఫ్ఎస్సీ నెంబర్లను వెంట తీసుకుని కొత్తకార్డుల కోసం జిరాక్స్ కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. ఆ కార్డుపై తెలంగాణ చిహ్నం మినహా ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి చిత్రాలు లేకపోయినా అమాయకులు నమ్మి తమ సమాచారం చెప్పి ఆ కార్డులను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. ఈ విషయమై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నందినిని వివరణ కోరగా.. ప్రభుత్వం కొత్త కార్డులను జారీచేయడం లేదని, జిరాక్స్ కేంద్రాలకు వెళ్లి గుర్తింపు లేని రేషన్ కార్డులు పొంది మోసపోవద్దని సూచించారు. సంబంధిత కేంద్రాలను తనిఖీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.




## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి



**మంచిర్యాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజక వర్గాల్లోని గ్రామ పంచాయతీలతో పాటు ఖానాపూర్ నియోజక వర్గంలోని జన్నారం మండలంలోని గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచు, ఉప సర్పంచు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం ఆయా జీపీల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల నియోజక వర్గంలోని లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండలాల్లోని వెంకట్రావుపేట్, దండేపల్లి, రాపల్లి గ్రామాల్లో నూతన ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, పాలక వర్గ ప్రమాణస్వీకరణ మహోత్సవం కార్యక్రమాల్లో మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొని సర్పంచులను, ఉప సర్పంచులను, వార్డు మెంబర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, పాలకవర్గం సభ్యులందరూ కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి సూచించారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన


**బెజ్జూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ దండే విఠల్, యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సామల రాజన్న ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్సీ దండే విఠల్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు దండ విట్టల్ యువసేన అధ్యక్షుడు సామల రాజన్న తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 106 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 12 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. 24 మందికి ఆపరేషన్ అవసరమని, 17 మందికి లెన్స్‌తో కూడిన అద్దాలు అందిస్తామని తెలిపారు. వైద్య పరికరాల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాచకొండ శ్రీ వర్ధన్, మాజీ జెడ్పీటిసి పంద్రం పుష్పలత, నాయకులు జగ్గ గౌడ్, రంగు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖంపూరులో నూతన ఆర్‌వో ప్లాంట్ ప్రారంభం

**నార్నూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండలంలోని ఖంపూర్ గ్రామంలో ఇటీవల నూతన ఆర్‌వో ప్లాంట్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీడీఓ పుల్లారావు దాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. ఆర్వో ప్లాంట్ ద్వారా గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రజలకు సురక్షితమైన తాగు నీరు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా చొరవతో ఇది సాధ్యమైందన్నారు.




# సిరుల మాగాణి సింగరేణి



**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

బొగ్గు ఉత్పత్తిలో రారాజు సింగరేణి కాలరీస్ కంపెనీ డిసెం బరు 23తో 136 వసంతాలు పూర్తి చేసుకొని, 137వ వ సంతంలోకి అడుగు పెడుతోంది. ఏటేటా తన కార్యక లాపాలను విస్తరిస్తున్న సింగరేణి నూతన ఆవిష్కరణ లతో ముందుకు సాగుతోంది. "ద హైద్రాబాద్ (దక్కన్) కంపెనీ లిమిటెడ్"గా పిలవబడే సంస్థ తొలిసారిగా 1889లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించగా 1920 డిసెం బర్ 23న సింగరేణి కాలరీస్ లిమిటెడ్‌గా అవతరించిం ది. భారతదేశంలో 1774 సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీ రాంచీలోని రాణిగంజ్ కోల్‌ఫీల్డ్ పేరిట మే 4న బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించింది. 1956లో బొగ్గు ఉత్ప త్తిని పెంచుకోవడానికి శాస్త్రీయ పరమైన అభివృద్ధి కార్య క్రమాలు, పంచవర్ష ప్రణాళికలు వంటివి భారత ప్రభు త్వం ప్రవేశపెట్టింది. భారతదేశంలోనే మొట్టమొదటి ప్ర భుత్వరంగ సంస్థగా సింగరేణి పేరు, ప్రఖ్యాతులు గడిం చింది. 19వ శతాబ్దపు పూర్వార్థంలో ఈ ప్రాంతంలో అన్వేషణ జరిపి బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు.

**నూతన ఆవిష్కరణలతో...**

136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రగల సింగరేణి సంస్థ ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతూ ఇతర పరిశ్రమలకు ఆదర్శంగా నిలుస్తోంది. బొ గ్గు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న సంస్థ కాలక్రమేణ తన కార్యకలాపాలను విస్తరించడం ద్వారా సోలార్ వి ద్యుత్ ఉత్పత్తి రంగంలో అడుగిడింది. పర్యావరణహిత, వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా సింగరేణి వ్యాప్తం గా సోలార్ విద్యుత్ ఉత్పత్తికి నాంది పలికింది. అంతే గాక థర్మల్, సోలార్, పంప్‌డ్ స్టోరేజీ, జియో థర్మల్ ప్రాజెక్టుల ఏర్పాటు, గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియం నై ట్రేట్ తయారీ, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ ఉత్పత్తికి చర్యలు చేపడుతోంది. కంపెనీ సుస్థిర అభివృద్ధి కోసం నూతన ప్రాజెక్టుల సాధనకు యాజ మాన్యం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా వివిధ ఏరియాలలో నూతన గనుల ఏర్పాటుకు అనుమతులు సైతం సాధించింది.

**కార్మికులకు లాభాల వాటా....**

సింగరేణి కార్మికులకు ఈ ఏడాది అత్యధిక లాభాలా వాటాను కూడా పంపిణీ చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను సంస్థ ఆర్జించిన నికర లాభం రూ. 6,394 కోట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. అందులో సింగరేణి భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టుల కోసం రూ. 4,034 కోట్లను కేటాయించగా, మిగిలిన రూ. 2,360 కోట్లలో 34 శాతం కింద రూ. 819 కోట్లను కార్మికుల వా టాగా ప్రకటించారు. లాభాల వాటాతో సంస్థలో పని చేస్తున్న 41వేల మంది కారికులకు ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం 34 శాతం బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ. 1,95,610 వరకు లభించింది. గత ఏడాది సగటున ఒక్కో కార్మికునికి రూ. 1,87,321 లాభాల బోనస్ చెల్లించగా, ఈ ఏడాది ఒక్కో ఉద్యోగికి గత సంవత్సరానికి అదనంగా రూ. 8,289 వరకు లాభాల బోనస్ లభించింది.


- బొగ్గు ఉత్పత్తిలో రారాజు సింగరేణి
- దేశంలోనే అత్యుత్తమ పరిశ్రమగా గుర్తింపు
- బొగ్గు ఉత్పత్తిలో సుదీర్ఘ చరిత్ర
- వేలాది మందికి ఉపాధి
- ఘనమైన చరిత్ర బొగ్గుబాయిల సొంతం
- తెలంగాణ కల్పతరువు
- దేశంలోని అనేక పరిశ్రమలకు బొగ్గు సరఫరా
- థర్మల్, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో నవశకం
- ఇతర రాష్ట్రాల్లోనూ సింగరేణి బొగ్గు ఉత్పిత్తి
- 136 వసంతాలు పూర్తి చేసుకున్న సింగరేణి
- నేడు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం

**నైనీ బొగ్గు ఉత్పత్తికి శ్రీకారం....**

తెలంగాణ మాదిరిగా ఇతర రాష్ట్రాల్లోనూ సింగరేణి బొగ్గు ఉత్పత్తికి శ్రీకారం చుడుతోంది. ఒడిశాలోని నైనీ ప్రాంతంలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలనే లక్ష్యంతో యాజమాన్యం ముందడుగు వేస్తోంది. నైనీ బొగ్గు బ్లా క్‌లో ఉత్పత్తికి జూలై 12న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మ ల్లు భట్టి విక్రమార్క ఒడిశా ముఖ్యమంత్రితో సమావేశ మై బొగ్గు ఉత్పత్తిపట్ల చర్చించగా సానుకూల స్పందన లభించింది. నైనీ బ్లాక్‌కు ఇప్పటికే అవసరమైన అనుమతులు, భూ కేటాయింపు ప్రక్రియ పూర్తికాగా త్వరలో ఉత్పత్తి ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.


**40వేల మంది కార్మికులతో...**

గతంలో లక్షా 16వేల కార్మికులతో కళకళలాడిన సింగరేణి సంస్థ ప్రస్తుతం కార్మికులను గణనీయంగా తగ్గించే పనిలో నిమగ్నమైంది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న సింగరేణి కార్మికుల సంఖ్య ప్రస్తుతం 40 వేలకు పడిపోయింది. బొగ్గు లక్ష్యాలు పెరుగుతున్నప్పటికీ ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, ఔట్‌సోర్సింగ్ ఫలితంగా కార్మికుల సంఖ్యను క్రమంగా కుదిస్తూ వస్తున్నారు. పర్మినెంట్ కార్మికుల స్థానంలో బొగ్గు బావుల్లో సుమారు రెండున్నర లక్షలకు పైగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మి కులతో పనులు చేయిస్తున్నారు. కొత్త గనులు ప్రారం భించడం ద్వారా ఉద్యోగవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తద్వారా కార్మికుల సంఖ్యను పెంచుతూ గత చరిత్ర పునరావృతం కోసం పాటుపడాలని కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి. సింగరేణి ఆవిర్భావ వేడుకలకు సింగరేణి మొండి చెయ్యి చూపనున్నదా.. అంటే అవుననే సమాధానమే వస్తున్నది. సింగరేణిఆవిర్భవించి 130 ఏళ్లయింది. ఏటా నిర్ణయించే ఆవిర్భావ వేడుకలకు ఈ సారి యాజమాన్యం మంగళం పాడింది. నిధుల కొరత పేరుతో సింగరేణి 130 ఏళ్ల చారిత్రక ఉత్సవాలకి ఎగనామం పెట్టింది. ఎప్పుడు ఎప్పుడాని ఎదురుచూస్తున్న కార్మిక లోకానికి ఉత్సవాలకు కొర్రి పెడుతూ, తీవ్ర నిరాశకు గురిచేస్తుంది. ప్రతీ యేటా డిసెంబర్ 23 న సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో అబ్బురపరిచే రీతిలో సింగరేణి వేడుకలు కన్నుల పండువగా జరుపుతారు. పది రోజుల క్రితమే ఫుట్బాల్ క్రీడాకారుడు మిస్సి ఆట కోసం రూ. 10 కోట్లు కేటాయించిన సింగరేణికి సింగరేణి వేడుకలకు నిధుల కొరత సాకుతో వేడుకలకు నిధులు లేవనడాన్ని కార్మిక సంఘాలు, కార్మికులు తావు పడుతున్నారు. గతంలో సింగరేణి ఆవిర్భావ ఉత్సవాలకు ప్రతి ఏరియాకు రూ. మూడున్నర లక్షల బడ్జెట్‌ను కేటాయించి అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించేది. ఈసారి ప్రతి ఏరియాకు రూ.60 వేలు మాత్రమే కేటాయించింది. అదికూడా జీఎం ఆఫీస్ కేంద్రంలో పతాకవిష్కరణ కోసమే ఈ నిధులను కేటాయించింది. సింగరేణి వేడుకల నిర్వహణ విషయంలో సింగరేణి యాజమాన్యం అనూహ్యమైన మార్పు సింగరేణి కార్మిక లోకాన్ని ఒక్కసారిగా షాక్ గురిచేసింది. మొక్కుబడిగా వేడుకలకు పరిమితం కావడంపట్ల సింగరేణిలో నిప్పులు చెరుగుతున్నారు. కేవలం జెండా ఆవిష్కరణలతోనే వేడుకలు సరిపెట్టుకునే మొక్కుబడిగా తంతుగా కార్యక్రమం ముగించడం పట్ల విమర్శలు పెల్లుబికుతున్నాయి. సింగరేణి కార్మికులకు పండుగ లాంటి సింగరేణి వేడుకల్ని కంపెనీ నిలిపివేయడంపై కార్మిక సంఘాల రావాల్సిన స్పందన లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏదో మొక్కుబడిగా మాట్లాడుతున్నారు. కంపెనీ తీరును సూటిగా వ్యతిరేకించడం లేదు. ప్రధాన సంఘాల నేతల్లో కొందరూ వేడుకల వల్ల దుబారా ఖర్చులా గా మాట్లాడుతూ పరోక్షంగా కంపెనీ నిర్ణయాన్ని సపోర్టు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇంతకు ముందు ఇప్పటి వరకు జరిగిన సింగరేణి వేడుకల నిర్వహణ తో దుబారా ఖర్చు జరగలేదా? అని కార్మిక సంఘాల నేతల్ని కర్మకులు ప్రశ్నిస్తున్నారు. వేడుకల పై కంపెనీ నిర్ణయాన్ని ఖర్చులతో ముడిపెట్టి చూడకూడదు. దాని వెనుక కంపెనీ కుట్ర ను ఖండించాలి. మిస్సీ ఆట కోసం రూ.10 కోట్లు కేటాయిస్తే ఏ కార్మిక సంఘం నాయకుడు ఖండించలేదు. అది దుబారా అని ఎవరూ అనలేదు. కార్మిక సంఘాల్లో సమర్ధవంతమైన పనితీరు లోపం ఇలాంటి పరిస్థితులకి ప్రధాన కారణంగా పలువురు భావిస్తున్నారు. సింగరేణి వేడుకల్ని నిర్వహణ పై కంపెనీ నిర్ణయం గుర్తింపు, ప్రతినిధ్య సంఘాల నేతలకు తేలిక జరిగిదేమి కాదని విమర్శలు ఉన్నాయి. ప్రధాన కార్మిక సంఘాలకు చెప్పకుండా యాజమాన్యం ఏపని చేయదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకు కార్మిక సంఘాల నుంచి పేలవంగా వస్తోన్న స్పందనలు అనుమానాలను స్పష్టం చేస్తున్నాయి.



















# కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గాలు

■ గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం ■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ చిత్తశుద్ధితో పనిచేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చి దిద్దాలని పిలుపు

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

జిల్లాలో గ్రామపంచాయతీ పాలకవర్గాలు సోమవారం కొలువు తీరాయి.ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో గ్రామ పంచాయతీలు సందడిగా మారాయి. గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించింది. ఖానాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ పెంబి,కడెం, జన్నారం, ఖానాపూర్, దస్తురాబాద్,ఉట్నూర్ మండలాల్లోని పలు పంచాయతీలో పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు చిత్తశుద్ధితో పని చేసి అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో అభివృద్ధి సాధించాలని అందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. పెంబి మండలంలోని పెంబి, ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్, మాస్కపూర్, కడెం మండలంలోని అంబర్‌పేట్, జన్నారం మండలంలోని పొనకల్, కలమడుగు, ఘనపూర్ గ్రామపంచాయతీల్లో జరిగిన పాలకవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




























# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, ఈ. ఆర్ఓలు, ఎఈఆర్ఓలతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి 13, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పాల్గొన్న అనంతరం జిల్లా అధికారులతో ఆమె మాట్లాడుతూ, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, బిఎల్ఓల వారీగా సమీక్ష నిర్వహించి పురోగతి లేని బిఎల్ఓలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచాపూల, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ నిబంధనల మేరకు

# సోయా కొనుగోళ్లు

### ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** సోమవారం జిల్లా కేంద్రం ఖుర్షిద్ నగర్‌లోని కేంద్ర ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ గోడౌన్‌ను అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్‌లోని సోయాబీన్ నిల్వలను, వాహనాల ద్వారా ఎగుమతి, దిగుమతి ప్రక్రియను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. దిగుమతి అవుతున్న సోయాబీన్ నాణ్యత శాంపిల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించి పంట కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మేనేజర్, వి.రవి కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ సాయి కృష్ణ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచుగా ప్రమాణ స్వీకారం చేసిన సివిల్స్ అభ్యర్థి



**నార్నూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** గ్రామ పంచాయతీలో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేస్తానని సివిల్స్ పరీక్షలకు సమాయత్తం అవుతూ నూతన సర్పంచుగా బాధ్యతలు స్వీకరించిన బాణోత్ కావేరి గజానంద్ నాయక్ అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద బడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ యునుస్ అక్బని, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్, దళిత రత్న నర్సింగ్ మోరే, మాజీ జెడ్పీటీసీ రూపావతి జ్ఞానోబా పుష్కర్ మరియు గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ మేజర్ పంచాయతీలో సందడే.. సందడి



**ఉట్నూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** ఉట్నూర్ మేజర్ పంచాయతీలో గత సర్పంచ్ ఎన్నికలు జరగలేదు. ఏళ్ల తర్వాత కొత్త పాలకవర్గం కొలువుదీరింది. ప్రస్తుత సర్పంచ్ ఎన్నికలు జరగగా ఉట్నూర్ మేజర్ సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రావ్ ప్రమాణం చేపించగా ఉట్నూర్ సర్పంచ్‌గా జాదవ్ అనిత శ్రీనివాస్ అనే నేను అనడంతో పాత బస్టాండ్ ఏరియా అంత డప్పుల వాయిద్యాలతో, కేరింతలతో, డ్యాన్సులతో మార్మోగింది. అనంతరం ఉప సర్పంచ్ మస్రత్ బేగం, వార్డు సభ్యులతో ప్రమాణం చేశారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు వేరు వేరుగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాదవ్ అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ నమ్మకంతో సర్పంచ్‌గా ఎన్నుకోవడంతో ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సహకారానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. సమస్యల పరిష్కారానికి సభ్యుల సమన్వయంతో, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. అంతకుముందు సర్పంచ్, ఉప సర్పంచ్‌ల నివాసాల నుండి పంచాయతీ కార్యాలయం వరకు బాణసంచా కాలుస్తూ, డప్పుల సప్పుళ్లతో శోభాయాత్ర నిర్వహించారు.



# కాంగ్రెస్‌లో చేరిన బూర్నూర్ సర్పంచ్

**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ రూరల్ మండలం బూర్నూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గెలిచిన స్వతంత్ర అభ్యర్థి ఆత్రం గంగారామ్, గ్రామ పటేల్ బుజంగ్ రావు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని నరేష్ జాదవ్ తెలిపారు. బూర్నూరు గ్రామ అభివృద్ధికి అండగా ఉంటానని గంగారామ్ అన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలి

**మామడ, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** గ్రామాల అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచులు నిరంతరం పాటుపడి గ్రామ రూపురేఖలు మార్చడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ తరఫున గెలుపొందిన 6 గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యులను సోమవారం మండల కేంద్రంలో సన్మాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని సమస్యలను తీర్చాలని, ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో కొలువుదీరిన కొత్త సర్పంచ్‌లు

### కాసిపేట మండలంలోని 22 జీపీల్లో
### కొలువు దీరిన పాలకవర్గాలు
### సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల
### బాధ్యతల స్వీకరణ
### కళకళాడిన గ్రామ పంచాయతీలు



**కాసిపేట, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)** కాసిపేట మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో సోమవారం సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్య లు బాధ్యతలు స్వీకరించారు. సర్పంచు.. ఉప సర్పంచు. వార్డు సభ్యులు అను మేము.. అంటూ ఆయా పంచాయతీల్లో అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవాలు చేశారు. స్పెషల్ ఆఫీసర్లు కాసపేట, ముత్యంపల్లిలో శేఖ్ సఫ్దర్ అలీ, పెద్దనపల్లి, సోమగూడెం(కే), లంబాడీతండా(కే)లో ఏవో చల్ల ప్రభాకర్, గట్రావ్‌ప ల్లి, దేవాపూర్‌లో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, కోమటిచేను, పల్లంగూడలో తహసీల్దార్ సునీల్ కుమార్, మద్దిమాడలో సీనియ ర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ, తాటిగూడ, ధర్మారావుపేట, మల్కెపల్లిలో పీఆర్ ఏఈ జగన్, రొట్టెపల్లి, వెంకటాపూర్, సోనాపూర్‌లో ఎంఈవో ముక్తవరం వెంకటేశ్వర స్వామి, మామిడిగూడెం, చిన్న ధర్మారంలో సూపరింటెండెంట్ లక్ష్మయ్య, బుగ్గగూడెంలో డీటీ అంజయ్య, కొండాపూర్, కోనూర్, లంబాడీతండా(డీ)లో ఇంట్రా ఏఈ సాయి అచ్యుత్‌ల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవాన్ని చేపట్టారు. ఈ మేరకు సర్పంచులు కొండాపూర్‌లో ఒల్లెపు శైలజ రాజు, కోనూర్‌లో పేరం మల్లేశ్, పెద్దనపల్లిలో కల్వల శరత్ కుమార్, తాటిగూడలో మడావి వెంకటేశ్, కాసిపేటలో నీలా రాంచందర్, ఉప సర్పంచ్ బూరుగుపల్లి రమేశ్, పల్లంగూడలో దుస్స విజయ, ముత్యంపల్లిలో చాకటి సుగుణ, మద్దిమాడ ఆడె దివ్య జంగు, దేవాపూర్‌లో సిడం రాందాస్, గట్రావ్‌పల్లిలో ఆత్రం జంగు బాయి, కోమటిచేనులో జాడి మాణిక్య, లంబాడీతండా(కే)లో బోడ బలరాం, రొట్టెపల్లిలో ఆత్రం కళావతి, మల్కెపల్లిలో కోట్నాక రఘు, సోనాపూర్‌లో అర్క మహేందర్, ధర్మారావుపేటలో జగునాక రాధ, మామిడిగూడెంలో బానోత్ రాణి, లంబాడీతండా(డీ)లో బానోత్ సహస్ర, బుగ్గగూడెంలో నవనందుల పుష్పలత, వెంకటాపూర్‌లో పెంద్రం శంకర్, సోమగూడెం(కే)లో కున్సోత్ చైతన్య, చిన్న ధర్మారంలో భూక్య స్వప్నతో పాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మొదటి సమావేశం నిర్వహించారు. బాధ్యతలను స్వీకరించిన సర్పంచ్, వార్డు సభ్యులకు ఆయా గ్రామస్తులు, నాయకులు, అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఎలాంటి ఘర్షనలు చోటు చేసుకోకుండా కాసిపేట, దేవాపూర్ ఎస్ఐలు ఆంజనేయులు, గంగారాం ఆధ్వర్యంలో పోలీస్ నిఘా చేపట్టారు.







# కొలువుదీరిన కొత్త సర్పంచ్‌లు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని పంచాయతీల్లో కొత్త సర్పంచ్‌లు కొలువుదీరారు. ఇటీవల పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పండుగ వాతావరణం మధ్య సోమవారం బాధ్యతలను స్వీకరించారు. దీంతో గ్రామ పాలన కొత్త పాలకవర్గాలచే షురూ అయింది. జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్(టి) నియోజకవర్గా పరిధిలో మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మహిళలు సత్తాచాటారు. మహిళలను రాజకీయాల్లో ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. ఇందులో భాగంగా వారికి కేటాయించిన స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లోనూ మహిళలు పోటీప డ్డారు. జిల్లాలో 335 గ్రామ పంచాయతీలు ఉన్నారు. ఇందులో వాంకిడి మండలం తేజగూడ, ఆసిఫాబాద్ మండలం రహప ల్లి, చిలాటిగూడలలో సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగలేదు. దీంతో 332 గ్రామ పంచాయతీలలో జరిగిన ఎన్నికల్లో 170 మంది మహిళ సర్పంచ్‌లు గెలుపొందారు.

**భారీ ఏర్పాట్లు..**
పంచాయతీల్లో నూతన పాలకవర్గాల సభ్యులు భారీ ఏర్పాట్ల మధ్య బాధ్యతలను స్వీకరించారు. జిల్లాలో మూడు విడతలుగా 332 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మొదటి విడత డిసెంబరు 11వ తేదీన జరగగా, రెండో విడత డిసెంబరు 14వ తేదీన, మూడో విడత డిసెంబరు 17వ తేదీన నిర్వహించారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో ఎన్నికలు ముగిసే వరకు కోడ్‌ను అమలులో ఉంచారు. ఈనెల 18వ తేదీ నుంచి కోడ్‌ను ఎత్తివేశారు. కొత్తగా ఎన్నికయిన సర్పంచ్‌లకు బాధ్యతలను అప్పగించేందుకు ప్రభుత్వం సైతం ఆలస్యం చేయకుండా గెజిట్ జారీ చేసింది. దీంతో అన్ని గ్రామాల్లో కార్యదర్శులు, ప్రత్యేకాధికారుల సమక్షంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల్లో గెలిచిన సభ్యులందరికి సమాచారం అందించి బాధ్యతలను అప్పగించారు. ఉదయం 11 గంటల నుంచి అన్ని గ్రామ పంచాయతీల్లో నూతన సర్పంచ్‌లు బాధ్యతలు తీసుకున్నారు. వారి మద్దుతుదారులు స్వీట్లు పంచుతూ టపాసులు పేల్చుతూ సంబ రాలు నిర్వహించారు. కాగా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన ముగిసింది. నూతన పాలకవర్గాలు కొలువుదీరడంతో ప్రత్యేకాధికారుల పాలన ఎత్తివేసినట్లయింది. పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. గత ఏడాది ఫిబ్రవరి 2వ తేదీ నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికా రుల పాలన జరుగుతోంది. సుమారు ఇరవై రెండు నెలల పాటు అన్ని గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన జరిగింది. ఎట్టకేలకు పంచాయతీలకు ఎన్నికలు జరిగిన కొత్త పాలకవర్గాలు కొలువు దీరడంతో ప్రత్యేక అధికారుల పాలన ముగిసినట్లయింది. ఆసిఫాబాద్ మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు గాను 25 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. రిజర్వేషన్లు అనుకులించకపోవడంతో రహపల్లి, చిలాటిగూడ సర్పంచ్ ఎన్నికలు జరుగలేదు. నూతనంగా ఎన్నికైన 25 మంది సర్పంచ్‌లు సోమవారం పదవీ

## పంచాయతీలకు కొత్త శోభ
## ముగిసిన ప్రత్యేక అధికారుల పాలన



బాధ్యతలు చేపట్టారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని సర్పంచ్‌ల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మితో పాటు అయా పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్ మండలం...**
కాగజ్‌నగర్ మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం అధికారులు నిర్వహించారు. 28 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను కేటాయించారు. ప్రత్యేక అధికారులు, సంబంధిత కార్యదర్శులు సమక్షంలో ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఆయా కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈసందర్భంగా పెద్దపెట్టున బాణా సంచాలను కాల్చారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

**వాంకిడి మండలంలో...**
మండలంలోని గ్రామ పంచాయతీల్లో సోమవారం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మండలంలోని 26 పంచాయతీల్లో అధికారులు అట్టహాసంగా సర్పంచ్‌లకు, ఉపసర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు. తేజాపూర్ పంచాయతీలో సర్పంచ్ పదవికి ఎన్నికలు జరుగక పోవడంతో అక్కడ కేవలం వార్డు సభ్యులకు మాత్రమే ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా వాంకిడి గ్రామ పంచాయతీలో సోమవారం జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమానికి సర్పంచ్‌తో పాటు ఏడుగురు వార్డు సభ్యులు గైర్హాజరైనారు. ఈ పంచాయతీలో 14 వార్డులకు గాను ఏడుగురు వార్డు సభ్యులు హాజరుకావడంతో ప్రత్యేక అధికారి శ్రావణ్‌కుమార్ వారిచే ప్రమాణ స్వీకారం



చేయించారు. మిగిలిన సర్పంచ్‌తో పాటు ఏడుగురు వార్డు సభ్యులు గైర్హాజరు కావడతో ఉన్నతాధికారుల ఆదేశాల మెరకు తిరిగి తేదీని నిర్ణయించి ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు తెలిపారు.

**బెజ్జూర్ మండలంలో...**
గత రెండేళ్లుగా ఎదురుచూస్తున్న పాలకవర్గాలు ఎట్టకేలకు సోమవారం కొలువుదీరాయి. మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో ఆయా పంచాయతీల ప్రత్యేకాధికారులు నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రత్యేకాధికారులు ప్రమాణస్వీకారం అనంతరం వారందరిని శాలువాతో సత్కరించి సన్మానించారు. బెజ్జూరులో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు రాచకొండ శ్రీవర్దన్, మాజీ సర్పంచ్ కోండ్ర జగ్గాగౌడ్, నాయకులు నాహీర్‌అలీ, రామకృష్ణ, కొడప విశ్వేశ్వర్ బీఆర్ఎస్ నాయకులు డోకె వెంకన్న, నరేందర్‌గౌడ్, అమీరొద్దీన్, భషరత్‌ఖాన్, మహేష్ తదితరులు ఉన్నారు.

**సిర్పూర్(యు) మండలంలో...**
సిర్పూర్(యు) గ్రామ పంచాయతీలకు ఇటీవల మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. మండలలోని 15 గ్రామ పంచాయితీల నూతన పాలకవర్గం పదవీ బాధ్యతల స్వీకరణ అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**లింగాపూర్ మండలంలో...**
లింగాపూర్ మండలంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం పూర్తయింది. లింగాపూర్ సర్పంచ్‌గా జాదవ్ రాజశేఖర్‌తో పాటు ఆయా గ్రామాల్లో గెలిచిన వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు



పాల్గొన్నారు.

**రెబ్బెన మండలంలో...**
రెబ్బెన మండలంలోని 24 పంచాయతీలలో సోమవారం సర్పంచులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు తదితరులుఉ పాల్గొన్నారు.

**సిర్పూర్(టి) మండలంలో...**
సిర్పూర్(టి) మండలంలోని 16 గ్రామపంచాయతీలలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచులు అయా గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం పదవీ బాద్యతలు చేపట్టారు. సిర్పూర్(టి) మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా వి నాగమణిని ప్రత్యేక అధికారి ఎంఈవో సదాశివుడు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఈఓ తిరుపతి, బీజేపీ పార్టీ జిల్లా అద్యక్షులు శ్రీశైలం, నాయకులు డాక్టర్ శ్రీనివాస్, నానయ్య తదితరులు పాల్గొన్నారు.

**దహెగాం మండలంలో...**
దహెగాం మండలంలోని 24 గ్రామపంచాయతీలలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచులు అయా గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం పదవీ బాద్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాదికారులు, పంచాయతీ కార్యదర్శులు, అయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**కౌటాల మండలంలో...**
కౌటాల మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. కౌటాల మండల కేంద్రంలో సర్పంచ్‌గా నక్క శంకర్, గుడ్లబోరిలో పెద్ది మంగ, గుండాయిపేటలో ఏలేకర్ సంతోష్‌తో పాటు మిగతా 17 గ్రామ పంచాయతీలలో సర్పంచులు బాధ్యతలు స్వీకరించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**తిర్యాణి మండలంలో...**
తిర్యాణి మండలంలోని 29 గ్రామపంచాయతీలలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచులు అయా గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం పదవీ బాద్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రత్యేకాదికారులు, పంచాయతీ కార్యదర్శులు, అయా పార్టీల నాయకులు అనిల్‌గౌడ్, సాగర్, వెంకటేశంగౌడ్, శ్రీనివాస్, గుణవంత్‌రావు, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.





# డిజిటల్ లెర్నింగ్ పుస్తకాల ఆవిష్కరణ



**మంచిర్యాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

'డిజిటల్ లెర్నింగ్ పైథాన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్' అం శంపైన విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో, స్వీయ అభ్యాసనం చేసుకునే విధంగా స్కూల్ అసిస్టెంట్ రాజమౌళి రాసిన పుస్తకాన్ని డీఈఓ కార్యాలయంలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలలో ప్రభుత్వం డిజిటల్ విద్యను ప్రోత్సహించే విధంగా 'ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్' పుస్తకాలను ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశపె ట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పైథాన్ ప్రోగ్రాం లాంగ్వేజ్‌ని మరింత సులభ తరం చేయాలని ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, డిస్టిక్ ప్లానింగ్ (ఐసిటిఅండ్ డిజిటల్ ఇనిషియేటివ్స్) కో ఆర్డినేటర్ భరత్, ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ జ, జెండర్ అండ్ ఈక్విటీ కో ఆర్డినేటర్ కె విజయలక్ష్మి, సీఎంఓఓ, చౌదరి, ఏసిజిఈ ఎస్ మల్లేష్, ఏఎంసి రాజకుమార్ పాల్గొన్నారు.




# జర్నలిస్టులకు అలర్ట్

## అక్రిడిటేషన్‌లపై జీవో రిలీజ్

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

జర్నలిస్టులకు అక్రిడిటేషన్ జారీ విషయంలో తెలం గాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్–2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో నంబర్ 252ను సోమవారం కె.రామకృష్ణారావు జారీ చేశారు. కొత్త నిబంధనల ప్రకా రం రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేళ్లుగా నిర్ణయించారు. కొత్త కమిట లు ఏర్పాటయ్యే వరకు పాతవే కొనసాగుతాయని పేర్కొ న్నారు. ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపో ర్టర్లకు గుర్తింపుగా అక్రిడిటేషన్ కార్డు, డెస్క్ జర్నలిస్టుల కు మీడియా కార్డు ఇవ్వనున్నారు. మీడియా కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మాత్రమే పనికివస్తాయిని పేర్కొన్నారు.

**డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు...**

డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రిడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది విజిటర్స్ ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే ఇస్తారని పేర్కొన్నారు.

**ఎలిజిబిలిటీ క్రైటీరియా...**

**న్యూస్ పేపర్లు:** కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవు తున్న దినపత్రికలే అక్రిడిటేషన్‌కు అర్హులు. పీఆర్‌జిఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

**ఎలక్ట్రానిక్ మీడియా:** శాటిలైట్ ఛానళ్లు 50% వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం 3 బులెటిన్లు టెలికాస్ట్ చేయాలి.

**జర్నలిస్టుల అర్హత:** స్టేట్ లెవల్ అక్రిడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలి. నియో జకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి.

**ఫ్రీలాన్స్ అండ్ వెటరన్ జర్నలిస్టులు :** 15 ఏళ్ల అనుభ వం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏళ్ల అనుభవంతో పాటు 58 ఏళ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డుల కు దరఖాస్తు చేసుకోవచ్చు.

**కమిటీల నిర్మాణం :** రాష్ట్ర కమిటీ మీడియా అకాడమీ చైర్మన్ చైర్మన్‌గా, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కో–చైర్మన్ గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూని యన్‌ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ఉంటారు.

**జిల్లా కమిటీ :** జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

**నిబంధనల ఉల్లంఘన జరిగితే...**

అక్రిడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పు డు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధం గా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్ర భుత్వానికి ఉంటుంది. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం 250 చెల్లించాల్సి ఉంటుంది.




# చెట్లతోనే మానవ మనుగడ సాధ్యం

## మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

చెట్లతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని మాజీ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్మల్ మండలంలోని ఎల్లపల్లి ఎల్లపెల్లి శివా రులో రోడ్డు పక్కన ఓ వృక్షం గాలికి నేలకు ఒరిగిపోయింది. అటుగా వెళ్తున్న ఇంద్రకరణ్ రెడ్డి దాన్ని గమనించి వెంటనే సిబ్బందితో అక్కడికి వెళ్లి నేలకు ఒరిగిన వృక్షాన్ని స్వయంగా సిబ్బందితో కలిసి పైకి లేపి నిలబెట్టి వాహ నంలో ఉన్న నీరును పోసి వృక్షం పట్ల ఉన్న ప్రేమను చాటుకున్నారు.



## రెండోసారి సర్పంచ్‌గా

# ప్రమాణ స్వీకారం

**లక్ష్మణచందా, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మునిపల్లి గ్రామంలో మేడిపల్లి సునీత గంగాధర్ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. మేడిపల్లి సునీత 2013 నుంచి 2018 వరకు సర్పంచ్ గా చేశారు. ఇప్పుడు నూతనంగా 2025 సంవత్సరం లో రెండోసారి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, అరుణ ఏపీవో ప్రమీల ప్ర మాణ బాధ్యతలు నిర్వహించారు. సర్పంచ్‌గా మేడిపల్లి సునీత గంగాధర్, ఉప సర్పంచ్‌గా నూతికాడి రంజిత్ రెడ్డి, వార్డు మెంబర్స్ గా మేడిపల్లి లక్ష్మి నరసయ్య, లక్ష్మీగంగాధర్, గంగాధర్, గంగవ్వ ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, సుజాత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేయాలి




**సాత్నాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా, సాత్నాల మండలం, రామాయి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. గ్రామ సర్పంచ్‌గా కుంచాల మహేందర్ గ్రామస్తుల సమక్షం లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులతో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ విక్టర్‌రావు ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు నూతన పాలకవర్గానికి గ్రామస్తులు, పండితులు మల్లయ్య పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంచాల మహేందర్ మాట్లాడుతూ, గ్రామస్తులు తనపై నమ్మకంతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. ప్రభుత్వం అం దించే సంక్షేమ పథకాల ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందే లా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గం వార్డు సభ్యులు మౌనిక, టాక్రే కవిత, గీత, విశ్వనాథ్, ప్రమోద్, దివాకర్, దయాకర్, మహేందర్, పంచాయతీ కార్యదర్శి శాంతిప్రియ పాల్గొన్నారు.

## ఒక రోజు వేతనం చెల్లించాలని వినతి




**మంచిర్యాల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లాలో ఇటీవల జరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల రెండవ విడత ఎన్నికల్లో దేవాపూర్ సిమెంట్ కార్మికులకు ఒక రోజు వేతనంతో కూడిన సెలవు దినా న్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాపూర్ సిమెంట్ కంపెనీ యజమాన్యం ఎలక్షన్ రోజున వేతనం తో కూడిన సెలవు దినాన్ని ప్రకటించలేదన్నారు. అనం తరం అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చలి గుప్పిట్లో ఏజెన్సీ గ్రామాలు





**ఆసిఫాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

కుమరం భీం ఆసిఫాబాద్ ఏజెన్సీ చలి గుప్పిట్లో చిక్కి గజగజ వణుకుతోంది. రెండు మూడేళ్లలో ఎప్పుడు లేనంతగా ఈ ఏడాది ఒక్క సారిగా వాతావరణం మారిపోవడంతో ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు చలితో అవస్థలు పడిపోతున్నారు. ఉద యం తొమ్మిది గంటలైనా ఇళ్ల నుంచి బయటకు రాలేని పరి స్థితి నెలకొని ఉంది. ముఖ్యంగా ఏజెన్సీ మండలాలైన సిర్పూర్ (యు), కెరమెరి, జైనూర్, లింగాపూర్, తిర్యాణి, వాంకిడి, ఆసి ఫాబాద్ మండలాల్లో చలి తీవ్రత అత్యధికంగా ఉంది. పదిహే ను రోజులుగా సిర్పూర్ (యు) మండలంలో రాష్ట్రంలోనే అత్య ల్పంగా 4.8 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు తిర్యాణి మండలం గిన్నెధరిలో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. దీంతో ఆదివాసీలు రోజు వారి పనులకు వెళ్లేందుకు జంకుతున్నారు. శీతల గాలుల తీవ్రత వల్ల జలుబు, దగ్గు వంటి సీజన్ వ్యాధులు కూడా ప్రబలుతున్నాయి. ఇటు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోనూ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. ఈ పరిస్థితి రాబోయే రోజుల్లో తీవ్రతరం కావచ్చని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు ప్రజలు నెగళ్లతో ఉపశమనం పొందుతున్నారు. మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా చలిగాలులు వీస్తుండడంతో. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు కూడా మధ్యాహ్నం తరువాతే రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

## చర్మంపై మచ్చలు ఉంటే

# వైద్యులను సంప్రదించాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**

చర్మంపై తెల్లని పాలిపోయిన మచ్చలు ఉంటే వైద్యులను సంప్రదించాలని హెల్త్ ఎడ్యుకేటర్ రాథోడ్ రవీందర్ కోరారు. సోమవారం గాదిగూడ మండలంలోని అర్జుని, కోలంగూడ గ్రామాల్లో కుష్టువ్యాధిపై వైద్య బృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. 18 నుం చి డిసెంబర్ 31 వరకు కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కోసం ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.







# హ్యాపీ బర్త్ డే తానీష్ పటేల్

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తనయుడికి అభినందన వెల్లువ**

**ఉట్నూర్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తనయుడు వెడ్మ తనీష్ పటేల్ జన్మదిన వేడుకను సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని వారి నివాసంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపు కొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. తనీష్ పటేల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ అభిమానులు, బంధుమిత్రుల మధ్య తన తనయుడి పుట్టిన రోజు వేడు కలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తన తన యుడిపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అభిమానులకు కృతజతలు తెలిపారు.









# నాగోబా మహాపూజకు శ్రీకారం

## నెలవంక దర్శనంతో మెస్రం వంశీయుల ప్రత్యేక పూజలు

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం నాగోబా, పుష్య మాసం అమవాస్యను పురష్కరించుకోని జనవరి 18న కేస్లాపూర్ నాగోబా ఆలయంలో నిర్వహించే నాగోబా మహా పూజకు మెస్రం వంశీయులు శ్రీకారం చుట్టారు. సోమవారం రాత్రి కేస్లాపూర్ గ్రామంలోని నాగోబా ము రాడి వద్ద పుష్యమాసం ప్రారంభంను పురష్కరించు కొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చంద్రుడి నెల వంకను చూసిన సంప్రదాయ వాయిద్యాల మధ్య చిన్న పెద్ద తేడ లేకుండా మొక్కుకున్నారు. మంగళవా రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మెస్రం వంశీయులు కేస్లాపూర్ గ్రామంలోని నాగోబా మురాడి వద్ద చేరుకోని నాగోబా మహా పూజ ప్రచార యాత్రతో పాటు పవిత్ర మైన గంగాజలం సేకరణ యాత్ర, నాగోబా మహా పూజ నిర్వహణ, నాగోబా జాతర నిర్వహనపై చర్చించ నున్నారు. మంగళ వారం మధ్యహ్నం ప్రారంభించను న్న ప్రచారం రథం ఏడు రోజుల పాటు మెస్రం వంశీ యులు ఉన్న గ్రామాల్లో పర్యటించి పవిత్రమైన గంగా జల సేకరణ యాత్ర, నాగోబా మహా పూజ, నాగోబా జాతర నిర్వహనపై ప్రచారం చేయ నున్నట్లు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో కేస్లాపూర్ సర్పంచ్ మెస్రం తుకారం, నాగోబా ఆలయ కమిటి చైర్మన్ మెస్రం ఆనంద్‌రావ్, మెస్రం వంశం పెద్దలు మెస్రం చిన్ను పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# చెప్పులు వదిలేస్తేనే ఆ ఊరిలోకి ఎంట్రీ



**పుష్య మాసం అంటే తుమ్మగూడ గ్రామ వాసులకు పవిత్రమైన మాసం అందుకే ఈ నిర్ణయం**

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
పుష్యమాసం సందర్భంగా మండలంలోని తుమ్మగూడలో గ్రా మస్తులు ఆధ్యాత్మిక నియ మాల అమలుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు గ్రామ ముఖద్వారం వద్ద నిబంధనలతో కూడిన ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. పుష్యమాసం ముగిసే వరకు గ్రామం లోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో మెలగాలని తీర్మానిం చారు. ప్రతి ఒక్కరూ చెప్పులు ఊరి బయట వదలాలని, బయ టకు వెళ్లి వచ్చిన తరువాత స్నానం చేసి ఇంట్లోకి ప్రవేశించాల ని, బయట వ్యక్తులు, బంధువులు వచ్చినా ఇవే నియమాలు పా టించాలని తీర్మానం చేశారు. తేదీ: 22-12-2025 నుండి తేది: 22-01-2026 వరకు తుమ్మగూడ గ్రామానికి పాద రక్షలతో వచ్చేవారికి హెచ్చరిక బోర్డు. పాదరక్షలతో ఊరిలోకి వస్తే రూ.5000 వేల జరి మాన విధించబడును. అని బోర్డు ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధి కోసమే నిబంధనలు అమలు చేస్తున్నట్లుగా గ్రామ పెద్దలు తెలిపారు.

# ఎన్నికైంది ఒకరు.. మరొకరితో ప్రమాణ స్వీకారం



- నిబంధనలను పాటించని అధికారులు
- చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు
- సాత్నాల మండలంలో ఘటన

**ఆదిలాబాద్, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగిన ఘటన జిల్లాలో కలకలం రేపుతోంది. ఉమ్మడి జైనథ్ మండలం నుంచి నూతనంగా ఏర్పడిన సాత్నాల మండలంలోని తోయిగూడ పంచాయతీ సర్పంచ్‌గా చావన్ అనసూయ ఎన్నికైంది. ఆమె కొడుకు చావన్ చరణ్ సింగ్ సైతం వార్డు మెంబర్‌గా ఎన్నికయ్యాడు. సోమవారం అధికారులు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని చేపట్టారు. సర్పంచ్‌గా చావన్ అనసూయ ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉండగా, ఆమెకు బదులుగా కొడుకు వార్డు మెంబర్ చరణ్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశాడు. అదేవిదంగా 5వ వార్డు మెంబర్‌గా గెలిచిన ఈర్వే వందన ప్రమాణ స్వీకారం మొదలుపెట్టగాని అధికారులు చెప్పిన ప్రమాణ స్వీకారాన్ని అనుసరించకుండా మైక్‌ను తన భర్తకు అందించింది. దీంతో ఆమెకు బదులుగా భర్త ఈర్వే రవీందర్ ప్రమాణస్వీకారం పూర్తి చేశారు. అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను పాటించని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలంటూ పంచాయతీ అధికారి రమేష్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.



# బేల బంద్ ప్రశాంతం

## మద్దతు తెలిపిన అఖిల పక్ష నేతలు
## సోయా కొనుగోలు చేయాలంటూ జాతీయ రహదారిపై బైఠాయింపు

**బేల, డిసెంబర్ 22 (ప్రభాత సమాచారం)**
బేల మార్కెట్ యార్డ్‌లో సోయా కొనుగోలు చేయాలని చేపట్టిన బేల బంద్ విజయవంతమైనది. సోమవారం ఉదయం నుండే స్వచ్ఛందంగా వ్యాపారస్తులు తమ దు కాణాలను మూసివేశారు. రైతులు చేపట్టిన బంద్‌కు బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, బీఆర్ఎస్ నేతలు గంభీర్ ఠాక్రే, సతీష్ పవార్, తదితర నేతలు మద్దత్తు పలికారు. అనంతరం రైతులు, ఆయా పార్టీల నేతలు అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా చేపట్టారు. రెండు గంటలు పాటు జాతీయ రహదారిపై బైఠాయించి నిరస న తెలపడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపో యాయి. దీంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయిం ది. దీంతో డిప్యూటీ తాహసిల్దార్ వామన్ రైతు సమ స్యలు అడిగి తెలుసుకుని, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లతనని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ సంద ర్భంగా రైతులు మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల తడిసి న సోయా పంటలను కొనుగోలు చేయడానికి అధి కారులు ప్రభుత్వం ముందుకు రాకపోవడంతోని చాలా ఇబ్బందులు పడాల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పండిన పంటను ఎవరు కొనుగోలు చేస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే ఇబ్బందులు గురిచేస్తుంటే మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. ఇకనైనా ప్రభు త్వం, ఉన్నతాధికారులు దిగివచ్చి పండిన సోయా పం టలను బేషరతుగా కొనుగోలు చేయాలన్నారు.